**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | సోమవారం 27-10-2025 | సంపుటి : 11 | సంచిక : 255 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# దుబాయ్‌లో చంద్రబాబు ప్రసంగం


## ప్రతి ఒక్కరికీ ఆప్యాయంగా పలకరింపు



దుబాయ్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు గత శుక్రవారం యూఏఈ సహా గల్ఫ్ దేశాల్లో స్థిరపడిన ప్రవాసాంధ్రులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. గత స్మృతులను గుర్తు చేసుకుని మరీ కొందరిని పలకరించడంతో వారంతా సంతోషంతో ముగ్ధులయ్యారు. ఇక, ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు గంటల పాటు నిలబడి ఏకధాటిగా ప్రసంగించిన తీరుకు ప్రవాసాంధ్రులు.. ముఖ్యంగా యువకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 75 ఏళ్ల వయసులో కూడా ఎలాంటి అలుపు లేకుండా పాతికేళ్ల యువనేతగా చంద్రబాబు వ్యవహరించిన తీరును ప్రవాసులు కొనియాడారు. గత మూడు దశాబ్దాలుగా సీఎం దుబాయ్‌కు వస్తున్నా తొలిసారి రాజకీయాలకు అతీతంగా తెలుగువారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఇది వేలాది మందిని ఆకట్టుకుంది. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో 9 ఏళ్ల వేమూరి హాంశ్ నుంచి కాకినాడలో పుట్టి దుబాయ్‌లో స్థిరపడ్డ 92 ఏళ్ల ఫాతిమా బీ వరకు ఉన్నారు. ఫాతిమా బీ మాట్లాడుతూ.. "మా ఆంధ్రప్రదేశ్‌ను దుబాయ్ తరహాలో అభివృద్ధి చేయాలి." అని సీఎంకు సూచించారు. సీఎం తన ప్రసంగం అనంతరం వేదిక నుంచి దిగి వెళ్తూ వీల్ చైర్‌లో ఉన్న ఫాతీమా వద్దకు వెళ్లి ఆశ్వీర్వాదం తీసుకున్నారు. సౌదీ అరేబియా నుంచి వచ్చి తనను కలిసిన గడ్డం శిల్ప, చెన్నుపాటి అక్షితలతో సీఎం మాట్లాడుతూ.. గతంలో వారు తనను విజయవాడలో కలిసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సౌదీ అరేబియా, కువైత్, బహ్రెయిన్, ఖతర్, ఒమన్ దేశాల నుంచి కూడా తరలివచ్చారు. కాగా, సీఎం ప్రసంగం వినేందుకు భారీ సంఖ్యలో ప్రవాసులు తరలి వచ్చారని భారత కాన్సల్ జనరల్ సతీశ్ కుమార్ శివన్ తెలిపారు.


# మొంథాను ఎదుర్కొందాం

**మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తీవ్ర ప్రభావం**
**తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి**
**ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి**
**ప్రజలకు ముందస్తు హెచ్చరికలు పంపాలి**
**ప్రతి విభాగం సమన్వయం చేసుకోవాలి**
**సీఎం చంద్రబాబు నిర్దేశం... అధికారులతో టెలీకాన్ఫరెన్స్**




అమరావతి, అక్టోబరు 26: మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండటంతో అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అప్రమత్తం చేశారు. ఈనెల 27, 28, 29తేదీల్లో తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వాయుగుండం 28నాటికి తీవ్ర తుఫాన్‌గా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా, ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. మొంథా తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని, ప్రతి శాఖ, ప్రతి విభాగం సమన్వయంతో పని చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. తుఫాన్ నుంచి ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం సూచించారు. ఎస్ఎంఎస్ అలెర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తు హెచ్చరికలు పంపాలన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర ప్రాంత జిల్లాల్లో మోహరించాయన్న సీఎం.. తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా 27వేల సెల్‌ఫోన్ టవర్లును డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని చెప్పారు. విద్యుత్, టెలికం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని (మిగతా 8లో )

# ఆంధ్ర తీరం దిశగా దూసుకువస్తోన్న 'మొంథా' తుఫాను




విశాఖపట్నం, అక్టోబర్ 27: ఆంధ్ర తీరం దిశగా 'మొంథా' తుఫాను దూసుకువస్తోంది. బంగాళాఖాతంలో ఉన్న తీవ్ర వాయుగుండం, తుఫానుగా మారింది. ఇది మరింతగా బలపడి తీవ్ర తుఫానుగా పరిణామం చెందే అవకాశం ఉంది. ప్రస్తుతం ఇది.. పశ్చిమ వాయువ్యదిశగా కదులుతూ.. దిశ మార్చుకొని ఉత్తర వాయువ్య దిశగా కదలడం మొదలైంది.ఈ వాయుగుండం గంటకు 16 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ఇప్పటికిది తూర్పు ఆగ్నేయంగా , చెన్నైకి 680, దక్షిణాగ్నేయంగా కాకినాడకు 600 కిలోమీటర్లు, విశాఖపట్నంకి 710 కిలోమీటర్లు దూరంలో కేంద్రీకృతమై ఉంది.

# కుమ్రం భీమ్ పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకం

## 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ





న్యూఢిల్లీ/ఆసిఫాబాద్, అక్టోబరు 25 : నిజాం దురాగతాలపై యోధుడు కుమ్రం భీమ్ పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. కుమ్రం భీమ్ తన ధైర్యం, త్యాగంతో లక్షలాది మంది హృదయాలపై ముఖ్యంగా గిరిజన సమాజంపై చెరగని ముద్ర వేశారన్నారు. కుమ్రం భీమ్ 40 సంవత్సరాలు మాత్రమే జీవించినా.. ఆయన జీవితం ఎన్నో పాఠాలను నేర్పుతుందని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఆదివారం ప్రధాని తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 127వ ఎపిసోడ్‌లో 'జల్, జంగల్, జమీన్ హమారా' నినాదం కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీ పోరాట యోధుడు కుమ్రం భీం గురించి ప్రస్తావించి నివాళులర్పించారు. "నేను ఇప్పుడు మిమ్మల్ని గతకాలపు జ్ఞాపకాల్లోకి తీసుకెళతాను. 20వ శతాబ్ద ప్రారంభాన్ని ఊహించుకోండి! అప్పుడు స్వాతంత్ర్యం వస్తుందనే ఆశ కనుచూపు మేరలో లేదు. బ్రిటీ?షవారు భారతదేశం అంతటా అడ్డూఅదుపు లేకుండా దోపిడీ సాగిస్తున్నారు. హైదరాబాద్ ప్రజలకు అణచివేత కాలం మరింత భయంకరం. క్రూరమైన, నిర్దయుడైన నిజాం దురాగతాలను కూడా వారు భరించవలసి వచ్చింది. పేదలు, అణగారిన వర్గాలు, ఆదివాసీలపై దౌర్జన్యాలు వర్ణనాతీతం. వారి భూములను లాక్కున్నారు. భారీగా పన్నులు విధించారు. ఈ అన్యాయాన్ని నిరసించిన వారి చేతులను నరికివేశారు. ఈ దురాగతాలకు వ్యతిరేకంగా 20 ఏళ్ల యువకుడు నిలబడ్డాడు. ఆ పేరు చెప్పే ముందు అతని ధైర్యం గురించి నేను మీకు చెబుతాను. నిజాంకు వ్యతిరేకంగా ఒక్కమాట మాట్లాడటం కూడా నేరంగా పరిగణించే ఆ రోజుల్లో సిద్ధిఖీ అనే నిజాం అధికారిని ఆ యువకుడు బహిరంగంగా సవాలు చేశాడు. రైతుల పంటలను జప్తు చేయడానికి సిద్ధిఖీని నిజాం పంపాడు. కానీ అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సిద్ధిఖీని ఆ యువకుడు చంపాడు. నిజాం ప్రభుత్వ పోలీసుల నుంచి తప్పించుకుని వందల కిలోమీటర్ల దూరంలోని అసోంకు చేరుకున్నాడు. 1940లో ఆయనను నిజాం మనుషులు హత్య చేశారు. ఆ గొప్ప వ్యక్తి పేరు కుమ్రం భీమ్. ఈ నెల 22న ఆయన జయంతిని జరుపుకున్నాం. కుమ్రం భీమ్ ఎక్కువ కాలం జీవించలేదు. కానీ తన జీవితకాలంలో అసంఖ్యాక ప్రజల హృదయాలపై.. ముఖ్యంగా ఆదివాసీ సమాజంపై చెరగని ముద్ర వేశారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిలో కొత్త శక్తిని నింపారు" అని ప్రధాని అన్నారు. వచ్చే నెల 15న మనం 'ఆదివాసీ గౌరవ దినోత్సవం' నిర్వహించుకోనున్నామని చెప్పారు. "ఇది భగవాన్ బిర్సా ముండా జయంతి శుభ సందర్భం. దేశ స్వాతంత్ర్యం కోసం, ఆదివాసీ సమాజ హక్కుల కోసం ఆయన చేసిన కృషి సాటిలేనిది" అంటూ నివాళు లర్పించారు.

**వందేమాతర గీతం 150 ఏళ్ల వేడుకలు** వందేమాతర గీతం భారతీయుల్లో నిరంతరం దేశభక్తిని, ఐక్యతను నింపుతూ ఉంటుందని, అది భారతీయతకు శక్తిమంతమైన చిహ్నమని మోదీ అన్నారు. వందేమాతరం అనే ఒక్కపదమే మన గుండెల్లో ఎన్నో భావోద్వేగాలను కలిగిస్తుందని, శక్తినిచ్చి భరతమాత బిడ్డలుగా మన బాధ్యతలను గుర్తుచేస్తుందని చెప్పారు. బంకించంద్ర ఛటర్జీ రాసిన వందేమాతర గీతం వచ్చే నెల 7వ తేదీతో ఈ ఏడాది 150వ ఏట అడుగిడుతుందని, ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఆపరేషన్ సిందూర్'తో ఈ ఏడాది పండుగలు మరింత ఘనంగా జరిగాయన్నారు. భారతీయ కాఫీ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ సంపాదించుకుంటోందన్న మోదీ.. ఒడిసాలోని కోరాపుట్ సహా అనేక ప్రాంతాలను ప్రస్తావించారు.

**21వ శతాబ్దం భారత్–ఆసియాన్ దేశాలదే** ఇరవైఒకటో శతాబ్దం భారత్–ఆసియాన్ దేశాలదేనని మోదీ చెప్పారు. ఆసియాన్ దేశాల విజన్ 2045, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు ఒకటేనన్నారు. రాబోయే తరాలకు సమృద్ధికరమైన, ఉజ్వలమైన భవిష్యత్ అందించే దిశగా చర్యలు తీసుకుందామన్నారు. మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో జరుగుతున్న ఆసియాన్ దేశాల సదస్సులో ఆయన వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. నాలుగో వంతు ఆసియాన్ దేశాల్లోనే ఉన్నారని, భారత్–ఆసియాన్ దేశాలు భౌగోళికంగానే కాక ఉమ్మడి చారిత్రక విలువలు, కలిగి ఉన్నాయన్నారు.

# మొంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో పవన్ కళ్యాణ్ సమీక్ష.. కాకినాడ కలెక్టర్‌కు కీలక సూచన

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మొంథా తుపానుగా మారి, కాకినాడ పరిసరాల్లో తీరాన్ని తాకే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్‌తో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.కాకినాడ జిల్లాలో సముద్ర తీరం ఉన్న



తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతోపాటు తాళ్ళరేవు మండ లంపైనా తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉండబోతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. పవన్ కళ్యాణ్ చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "తుపాన్‌పై ప్రజలను అప్రమత్తం చేయండి. జిల్లావ్యాప్తంగా తీరం వెంబడి ఉన్న గ్రామాల ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోండి. తుపాను షెల్టర్లలో ఆహారం, ఔషధాలు, పాలు లాంటివన్నీ సమకూర్చి ఉంచండి. వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా అన్ని విభాగాలను సిద్ధం చేయాలి.

# మొంథా తుపాను ప్రభావం.. విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

అమరావతి : మొంథా తుపాను కారణంగా ఏపీ సర్కార్ పలు జిల్లాల విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించింది. తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే విశాఖపట్నం, అనకాపల్లి, పశ్చిమగోదావరి జిల్లాలో ఈనెల 27 నుంచి రెండు రోజుల పాటు సెలవును ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలకు, అంగన్‌వాడీలకు ఈ నెల 27, 28 తేదీల్లో సెలవులు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.అనకాపల్లి జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలకు ఈనెల 27, 28, 29 మూడు రోజుల పాటు సెలవులు ప్రకటిస్తూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా విద్యా సంస్థలను తెరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తూర్పుగోదావరి జిల్లాలో 27, 28వ తేదీల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. కలెక్టరేట్, రెవెన్యూశాఖ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలోని తీరప్రాంతాల్లో మొంథా తుపాను ప్రభావం తీవ్రంగా ఉండనుందని వాతావరణశాఖ



హెచ్చరికల మేరకు జిల్లా అధికారులు పలు చర్యలు తీసుకున్నారు తుపాను పరిస్థితుల దృష్ట్యా ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు అత్యవసరమైతే తప్పా ప్రయాణాలు చేయొద్దని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. ముఖ్యంగా సముద్రతీర ప్రాంతాల్లో ప్రజలు తిరగవద్దని , ఇప్పటికే బీచ్‌లు, పర్యాటక రిక్రియేషన్ సంబంధిత కార్యకలాపాలను నిలిపివేసినట్లు వెల్లడించారు.

# సంపాదకీయం

సోమవారం 27-10-2025

## బీహార్‌లో వేడెక్కుతున్న రాజకీయం !

బీహార్ శాసనసభ ఎన్నికల వేళ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రచారం వేడెక్కింది. ఆర్‌జెడి పరిపాలన నాటి అవినీతి గురించి వందేళ్లయినా చర్చించుకుంటారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ ఘాటుగానే స్పందించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో బీహార్‌కు ఒరిగిందేమిటని నిలదీశారు. ఇకపోతే ఇక్కడ ఎన్నికలను ఎదుర్కొంటున్న ఇండియా బ్లాక్  మహా ఠట్‌బంధన్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్‌ను ఏకాభిప్రాయంతో ప్రకటించి అధికార జెడియు నేతృత్వంలోని ఎన్‌డిఎకి తిరుగులేని సవాల్ విసిరింది. అయితే కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. అందుకే పలుచోట్ల పరస్పర పోటీకి దిగారు. దీనికితోడు ప్రచార పోస్టర్లలో రాహుల్ బొమ్మ లేకుండా ఆర్‌జెడి ముందుకు వెళుతోంది. ఇవే అంశాలను ఎన్‌డిఎ ఎత్తిచూపు తోంది. వారిమధ్యన పొత్తులే సరిగా లేవని, అది మహాగట్‌బంధన్ ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు. ప్రశాంత్ కిశోర్ పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందన్నది కూడా ముఖ్యం. పికె కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఈ రెండు కూటములను నిలవరించి ముందుకు రావడం కష్టమే. అలాగని హంగ్ ఏర్పడుతుందని ఎక్కడా చెప్పడం లేదు. బీహార్‌లో గత దశాబ్దంన్నర పాలనా కాలంలో నితీష్ వేసిన వేషాలు అన్నీ ఇన్నీ కావు. పదవే లక్ష్యంగా కూటములు ఫిరాయించిన చరిత్ర ఆయన స్వంతం. ఆయన విధానాన్ని బిజెపి అందివచ్చిన ప్రతిసారీ వల వేసి ఉపయోగించుకుంది. 2020 అక్టోబర్–నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బిజెపి పంచన చేరి నితీష్ సిఎం అయ్యారు. ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహా ఘట్‌బంధన్ వైపు వచ్చి తిరిగి సిఎం అయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్‌డిఎ తీర్థం పుచ్చుకొని పదవి కాపాడుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి కావాల్సిన సీట్లు తగ్గగా తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లొచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామంటున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరిస్తోంది. మొత్తం 243 సీట్లలో బిజెపి, జెడియు చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ భాగస్వామ్య పార్టీలకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజనాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బిజెపి చెబుతున్నదాంట్లో నిజం కనిపించదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జెడియును మింగేసి ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది. నితీశ్‌ను నమ్మినట్ఉ కనిపిస్తున్నా..ఎప్పుడైనా మింగేందుకు సిద్దంగా ఉంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తే నితీశ్‌ను పక్కన పెట్టడం ఖాయమని తెలుస్తోంది.  బిజెపి రాజీకయంగా వేసే ఎత్తుగడలు పలు రాష్టాల్లో్ర ఇప్పటికే రుజువైంది. అందుకు తార్కాణం మహారాష్ట్రనే. సిఎం ఏక్‌నాథ్ షిండే  నేతృత్వంలో ఎన్‌డిఎ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ బిజెపికి ఎక్కువ సీట్లు రావడంతో సిఎం పదవిని బిజెపి తీసుకొని కూటమి పొత్తు ధర్మానికి నీళ్లొదిలింది. అటువంటిదే బీహార్‌లో నితీష్ విషయంలో బిజెపి చేయదని గ్యారంటీ లేదు. ఇకపోతే ఎన్నికలకు ముందుగానే తమ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీ అధ్యక్షుడైన ముఖేష్ సహాని పేరును సైతం ప్రకటించి ఎన్నికల సమరానికి సై అంది. అయితే ఆర్‌జెడి గత పాపాలు వెన్నాడుతున్నాయి. లాలూ హయాంలో జరిగిన కుంభకోణాలు ఎన్నో ఉన్నాయి. తమ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో ఎలాంటి ఇబ్బందులూ లేవని డాంబికాలు పలుకుతున్న ఎన్‌డిఎ తమ సిఎం అభ్యర్థి ఎవరో ఎన్నికల అనంతరమే ప్రకటిస్తామని బిజెపి, అమిత్‌షా దాటవేస్తూ వచ్చారు. జెడియు చీఫ్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఎ ఎన్నికలకు వెళుతోందని అంటూనే, ఈ సారి నితీష్ సిఎం అవుతారన్న గ్యారంటీ లేదని చెప్పకనే చెప్పారు. దీన్నిబట్టి నితీష్ మెడపై బిజెపి కత్తి వేలాడతీసిందని అర్థమవుతుంది. బీహార్‌లో గెలిచేందుకు బిజెపి తొక్కని అడ్డదార్లు లేవు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్‌ఐఆర్)ను ప్రయోగించింది. ఇ.సికి ఎంతమాత్రం సంబంధం లేని పౌరసత్వ నిర్ధారణ అంశాన్ని చేర్చేలా పావులు కదిపింది. దీనిపై ప్రతిపక్షాలు సుప్రీం కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ఏకంగా 65 లక్షల ఓట్లు తొలగించారు. దీనిపై విచారణకు సుప్రీం కోర్టు ఆదేశించినా ఇంకా పూర్తి స్థాయిలో విచారణ లేదు. ఓట్ల చోరీపై మహా గట్‌బంధన్ పెద్ద ఆందోళనే చేసింది.మహా గట్‌బంధన్‌కు సంబంధించి 11 సీట్లలో స్నేహ పూర్వక పోటీలు కొనసాగుతున్నాయి. నితీష్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఇప్పటికే ముందస్తు సర్వేలు చెప్తున్నాయి. బీహార్‌లో బిజెపి, దాని మిత్రులను ఓడిస్తేనే కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు కొంత మేరకైనా బ్రేకులు పడతాయని విపక్ష కాంగ్రెస్ భావిస్తోంది. ఆ లక్ష్య సాధన కోసం తమలోని చిన్న చిన్న ఇబ్బందులను పరిష్కరించుకొని మహా గట్‌బంధన్ పని చేయాలని వారు కోరుకుంటున్నారు.

## ఢిల్లీ ఎయిర్‌పోర్టు టీ2 టర్మినల్ నుంచి ఎయిర్ ఇండియా డొమెస్టిక్ ఫ్లైట్‌ల రాకపోకలు



ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో టర్మినల్ విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఎయిర్ ఇండియా కీలక ప్రకటన చేసింది. తన టర్మినల్ ప్లాన్‌లో స్వల్ప మార్పులు జరిగినట్టు తెలిపింది. ఎయిర్ ఇండియాకు చెందిన 60 డొమెస్టిక్ ఫ్లైట్స్ రాకపోకలు మూడవ టర్మినల్‌కు బదులు రెండవ టర్మినల్ నుంచి జరుగుతాయని తెలిపింది. విగతా డొమెట్సిక్ ఫ్లైట్స్ యథావిధిగా టర్మినల్–3 నుంచి రాకపోకలు నిర్వహిస్తాయని పేర్కొంది. ఇక ఇంటర్నేషనల్ ఫ్లైట్స్ ఎప్పటిలాగే మూడవ టర్మినల్ నుంచి బయలుదేరతాయి. మూడో టర్మినల్ విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికుల సౌలభ్యం కోసం ఎయిర్ ఇండియా ఈ మార్పులు చేసింది. టర్మినల్స్ మధ్య రాకపోకల కోసం ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొంది.ఎయిర్ ఇండియా ప్రకటన ప్రకారం, ఒకటితో మొదలయ్యే(ఉదాహరణకు ఎఐ–1797) నెంబర్లు ఉన్న డొమెస్టిక్ ఫ్లైట్స్ రాకపోకలు టర్మినల్–2 నుంచి జరుగుతాయి. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి బగ్గీ రైడ్స్ కూడా అందుబాటులో ఉంటాయి. ఇక నిర్వహణ పనుల కారణంగా రెండవ టర్మినల్‌లో తాత్కాలికంగా నిలిచిపోయిన కార్యకలాపాలు నేటి నుంచి మొదలయ్యాయి. దీంతో, అన్ని టర్మినల్స్ అందుబాటులోకి వచ్చినట్లైంది. ఈ మేరకు ఫ్లైట్ నెంబర్స్ ప్లాన్‌లో కూడా మార్పులు జరిగాయి. ముఖ్యంగా ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు మరింత సరళతరం చేసేందుకు, ప్రయాణికులకు జర్నీలు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు ఈ మార్పులు చేస్తున్నారు

## మహారాష్ట్ర మహిళా డాక్టర్ ఆత్మహత్య కేసు.. ఎస్సై అరెస్టు







మహారాష్ట్రలో ప్రభుత్వ మహిళా డాక్టర్ ఆత్మహత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై గోపాల్ బదానేను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫల్టన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి బదానే లొంగిపోయారని సతారా ఎస్పీ తుషార్ దోషీ తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడిగా ఉన్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రశాంత్ బాంకర్‌ను కూడా ఫల్టన్ పోలీసులు అరెస్టు చేశారుసతారా జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌గా చేస్తున్న బాధితురాలు గురువారం రాత్రి హోటల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. తన చేతిపై సూసైడ్ లేఖ రాశారు. ఎస్సై బదానే తనపై పలుమార్లు అత్యాచారం చేశారని ఆరోపించారు. తనను బాంకర్ మానసికంగా వేధించాడని అన్నారు. బాంకర్ తండ్రి ఇంట్లోనే బాధితురాలు అద్దెకు ఉన్నారు. ఇక ఆత్మహత్యకు ముందు ఆమె బాంకర్‌తో మాట్లాడినట్టు కూడా తెలుస్తోంది మరోవైపు, మృతురాలి సూసైడ్ నోట్ వెలుగులోకి రాగానే పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. దర్యాప్తు అనంతరం, బదానేను సస్పెండ్ చేశారు. తాజాగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు.బీడ్ జిల్లాల్లోని వాద్వానీ తెహ్సిల్‌లో శుక్రవారం మృతురాలి అంత్యక్రియలు జరిగాయి. ఆమె మరణానికి కారణమైన వారికి మరణ శిక్ష విధించాలని బంధువులు డిమాండ్ చేశారు. తనకు వేధింపులు ఎదురవుతున్నాయని ఆమె పలు మార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. మెడికల్ రిపోర్టులను తారుమారు చేయాలంటూ ఆమెపై ఒత్తిడిని తీసుకొచ్చారని కూడా అన్నారు. ఆమెను వేధించేందుకు ఆసుపత్రి యాజమాన్యం పోస్టుమార్టం డ్యూటీలు వేసిందని కూడా మండిపడ్డారు. ‘ఆమె తండ్రి ఓ రైతు. ఆయన పెద్దగా చదువుకోలేదు. నేను ఆమెను స్కూలుకు తీసుకెళ్లి తీసుకొచ్చేవాణ్ణి. ఆమె ఎమ్‌బీబీఎస్ తరువాత ఎండీ చేయాలని భావించింది. ఈఎన్‌టీ లేదా నాన్ క్లీనికల్ బ్రాంచెస్‌కు వెళదామని భావించింది’ అని మృతురాలి మేనమామ ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఈ ఉదంతం రాజకీయ కలకలానికి కూడా దారి తీసింది. మెడికల్ రిపోర్టులు మార్చాలంటూ ఒత్తిడి తెచ్చిన ఎంపీని ఈ కేసులో నిందితుడిగా చేర్చాలని బీజేపీ ఎమ్మెల్యే సురేశ్ ధాస్ డిమాండ్ చేశారు. ఆ ఎంపీ ఎవరనేది మాత్రం ఆయన పేర్కొనలేదు.

## చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో దర్యాప్తు ముమ్మరం..

హైదరాబాద్: చాదర్‌ఘాట్ విక్టోరియా గ్రౌండ్ కాల్పుల కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మరోసారి ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. ఫోరెన్సిక్ టీమ్‌తో క్లూస్ సేకరిస్తున్నారు. కాల్పుల ఘటన కేసులో ఃనిబ 304, 109, 132 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు సుల్తాన్ బజార్ పోలీసులు తెలిపారు. డీసీపీ చైతన్యకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇద్దరు నిందితుల్లో మహమ్మద్ ఒమర్ అన్సారీ చికిత్సపొందుతుండగా.. మరో దొంగ పరారీలో ఉన్నారు. అతని కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మరోవైపు నిందితుడు మహమ్మద్ ఒమర్ అన్సారీ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.అయితే.. చాదర్‌ఘాట్ సమీపంలో శనివారం సాయంత్రం ఇద్దరు స్నాచర్లు సెల్‌ఫోన్లు కొట్టేసేందుకు యత్నించిగా అడ్డుకున్న పోలీసులపై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో మొబైల్ స్నాచింగ్ చేసి పారిపోతున్న మహమ్మద్ ఒమర్ అన్సారీ.. ఎదురుతిరిగి గన్‌మెన్ సత్యనారాయణ మూర్తిపై కత్తితో దాడి చేశాడు. ఇది గమనించిన సౌత్‌ఈస్ట్ డీసీపీ చైతన్యకుమార్ తన దగ్గర ఉన్న గన్‌తో అన్సారీపై రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఒక తూటా భుజంపై, మరొకటి ఛాతీ భాగంలో తగలటంతో అన్సారీ కిందపడిపోయాడు. దీంతో వెంటనే అన్సారీని.. అలాగే గాయపడిన డీసీపీని, గన్‌మెన్‌ను పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు.కాగా, డీసీపీ చైతన్య, గన్‌మెన్ సత్యనారాయణమూర్తి హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు. మరోవైపు బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఒమర్ అన్సారీకి చికిత్స కొనసాగుతోంది. అయితే.. ఇప్పటికే అన్సారీపై 20 కేసులు, రెండు సార్లు పీడీ యాక్టులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవలే రెండేళ్లు జైలుకెళ్లి వచ్చినట్లు పేర్కొన్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత తన కార్యకలాపాలపై ఫోకస్ పెట్టినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి ఘటన చోటుచేసుకుందని పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు ఇవాళ అన్సారీకి శస్త్ర చికిత్స నిర్వహించనున్నట్లు సమాచారం.



## కాంకేర్ జిల్లాలో మరో 21 మంది మావోయిస్టుల లొంగుబాటు..!

మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ తగులుతున్నది. ఇటీవల పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోతున్న విషయం తెలిసిందే. తాజాగా మరో 21 మంది మావోలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బస్తర్ రేంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లొంగిపోయిన మావోయిస్టులు కేశ్‌కాల్ డివిజన్ కుమారి, కిస్కోడా ఏరియా కమిటీ మావోయిస్టులని.. లొంగిపోయిన వారిలో కేశ్‌కాల్ డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేష్, నలుగురు డీవీసీఎంలు (డివిజన్ వైస్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ఏఎంసీ (ఏరియా కమిటీ సభ్యులు)లతో పాటు ఎనిమిది మంది పార్టీ సభ్యులు ఉన్నారని పోలీసు అధికారులు తెలిపారు. బస్తర్‌రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. మావోయిస్టులు తాము అనుసరిస్తున్న మార్గం వ్యర్థమని భావించి.. వారి జీవితాలను పునర్నిర్మించుకునేందుకు జనజీవన స్రవంతిలోకి తిరిగి రావాలని ఎంచుకున్నారన్నారు. ఆయుధాలను విడిచిపెట్టిన 21 మందిలో 13 మంది మహిళలు, ఎనిమిది మంది పురుషులు ఉన్నారన్నారు. వారంతా సాయుధ పోరాటాన్ని వీడి శాంతి, పురోగతి మార్గంలో వెళ్లాలనుకుంటున్నారని పోలీస్ అధికారి పేర్కొన్నారు.లొంగుబాటు సమయంలో మావోయిస్టులు 18 ఆయుధాలను అప్పగించారు. ఇందులో మూడు ఒకే 47 రైఫిల్స్, నాలుగు ఎస్‌ఎల్‌ఆర్‌లు, రెండు ఇన్సాస్ రైఫిల్స్, ఆరు 303 రైఫిల్స్, రెండు సింగిల్ షాట్ రైఫిల్స్, ఓ బీజీఎల్ (బారెల్ గ్రెనేడ్ లాంచర్) ఉన్నాయి. చట్టప్రకారం పునరావసం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. లొంగుబాటు, పునరావాసానికి సంబంధించిన వివరాలన్నీ త్వరలోనే వివరిస్తామని ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పెద్ద సంఖ్యలో మావోయిస్టులు అడవి మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారు. అక్టోబర్ మూడో వారంలో దాదాపు 238 మంది మావోయిస్టులు లొంగిపోచారు. 17న బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయం జగదల్‌పూర్‌లో అధికారుల ముందు లొంగిపోయిన కేంద్ర కమిటీ (అఅ) సభ్యుడితో సహా దాదాపు 210 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసింది.

## ప్రయాణికులకు అలర్ట్.. ఆ రైల్వే స్టేషన్ పేరు మార్పు




మహారాష్ట్ర, అక్టోబర్ 26: ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ పేరును అధికారికంగా ఛత్రపతి శంభాజీనగం స్టేషన్‌గా మారుస్తూ సెంట్రల్ రైల్వే నిర్ణయం తీసుకుంది. ఔరంగాబాద్ నగరం పేరు మార్చబడిన మూడు ఏళ్ల తరువాత శనివారం సెంట్రల్ రైల్వే ఔరంగాబాద్ రైల్వే స్టేషన్‌ను అధికారికంగా “ఛత్రపతి శంభాజీనగర్ రైల్వే స్టేషన్” గా పేరు మార్చింది. కొత్త స్టేషన్ కోడ్ ‘అఖూఔ’ అని సెంట్రల్ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది.ఛత్రపతి శంభాజీనగర్ రైల్వే స్టేషన్ దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్ డివిజనపరిధిలోకి వస్తుంది. బిజెపి నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వం అక్టోబర్ 15న ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ పేరును మార్చడానికి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2023లో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని అప్పటి ప్రభుత్వం ఔరంగాబాద్ నగరాన్ని అధికారికంగా ఛత్రపతి శంభాజీనగర్‌గా పేరు మార్చింది. మరాఠా పాలకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడైన ఛత్రపతి శంభాజీ మహారాజ్‌కు నివాళిగా ఔరంగాబాద్ నగరం మార్పు జరిగింది.తాజాగా ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ పేరు కూడా శంభాజీ మహారాజ్ గా మారుస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. రైల్వే అధికారులు ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి స్టేషన్ పేరును మార్చడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా ఈ పేరు మార్పు ప్రక్రియను పూర్తొంది. ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ 1900లో హైదరాబాద్ 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో నిర్మించారు. ఛత్రపతి శంభాజీనగర్ ఒక పర్యాటక కేంద్రంగా ఉంది. ఈ నగరం చుట్టూ అజంతా గుహలు, ఎల్లోరా గుహలు వంటి అనేక చారిత్రక కట్టడాలు ఉన్నాయి.

## చిన్నారిపై కుక్కల దాడి.. సీసీటీవీలో రికార్డ్



వరంగల్, అక్టోబర్ 26: వీధికుక్కలు దాడులు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. గ్రామాల నుంచి పట్టణాల వరకు ఈ దాడులు జరుగుతున్నాయి. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరినీ వీధి కుక్కలు విడిచిపెట్టడం లేదు. ఒంటరిగా కనిపిస్తే చాలు కుక్కలన్నీ ఒక్కటై ఎగబడి పీక్కుతింటున్నాయి. దేశవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం చర్యలు తీసుకున్నా.. ఈ దాడులు మాత్రం ఆగటం లేవు. గ్రామ సింహాల దాడిలో చిన్నారి తీవ్రంగా గాయపడిన ఘటన మరొకటి వెలుగులోకి వచ్చింది. తెలంగాణలోని వరంగల్ జిల్లాలో ఈ ఘటన జరిగిందివరంగల్ న్యూషాయంపేటలో విషాద ఘటన జరిగింది. ఒంటరిగా రోడ్డుమీదకు వచ్చిన చిన్నారిపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. ఒక్క క్షణంలో కుక్కలన్నీ చిన్నారిపై పడి దాడి చేశాయి. ఒక కారు పక్కన సీసీ రోడ్డుపై చిన్నారి వేగంగా నడుస్తూ వెళ్తోంది. ఒక్కసారిగా తడబడి కిందపోయింది. పక్కనే పడుకొని ఉన్న ఒక కుక్క ఆ చిన్నారిపై దాడి చేసింది. వెంటనే అక్కడ ఉన్న కుక్కలన్నీ ఒక్కసారిగా అటాక్ చేశాయి. చిన్నారిని కింద పడేసి కొంత దూరం లాక్కెళ్లాయి. ఈ ఘటనను చూసిన ఒక వ్యక్తి, వెంటనే అప్రమత్తమై కుక్కలను తరిమి చిన్నారిని కాపాడాడు. చిన్నారిని తన కుటుంబ సభ్యులకు అప్పజెప్పాడు. గాయాలైన చిన్నారిని తల్లిదండ్రులు ఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబంధించిన ఘటన సీసీటీవీలో రికార్డ్ అయింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఒంటరిగా ఉన్న చిన్నారులు, వృద్ధులపై కుక్కలు దాడి చేయడంపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మణిపూర్‌లో డెంగ్యూ విజృంభన.. 3,300 దాటిన కేసులు

మణిపూర్: మణిపూర్‌లో డెంగ్యూ విజృంభిస్తున్నది. అక్టోబర్ 25 నాటికి ఆ రాష్ట్రవ్యాప్తంగా 3,334 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఇంఫాల్ వెస్ట్‌లో అత్యధికంగా 2,323 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇంఫాల్ తూర్పులో మొత్తం 608 కేసులు నమోదయ్యాయి. మణిపూర్‌లో గత 24 గంటల్లో 69 కొత్త కేసులు నమోదైనట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ తెలిపింది. ఇంఫాల్ వెస్ట్‌లో కొత్తగా 38 కేసులు, ఇంఫాల్ తూర్పులో 21 కొత్త కేసులను గుర్తించినట్లు పేర్కొంది.కాగా, మణిపూర్‌లోని అన్ని జిల్లాల్లో డెంగ్యూ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. బిష్ణుపూర్‌లో 96, తౌబాల్‌లో 74, సేనాపతిలో 61, కాక్చింగ్ జిల్లాలో 45 డెంగ్యూ కేసులు నమోదైనట్లు చెప్పారు. ఉఖ్రుల్, చందేల్, తమెంగ్‌లాంగ్, టెంగ్నౌపాల్, కామ్‌జోంగ్, నోనీ, కాంగ్‌పోక్పి, చురచంద్‌పూర్ జిల్లాల్లో 50 కంటే తక్కువ కేసులు ఉన్నాయన్నారు.మరోవైపు జిరిబామ్, ఫెర్జావల్‌లో ఎలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. బిష్ణుపూర్ జిల్లాలో డెంగ్యూ వల్ల ఒకరు మరణించినట్లు వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నట్లు వివరించారు.

# గేదెలు మృతి....

**బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే**

**నష్టపోయిన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ**

**గేదెల మృతి కారణమైన వారిపై కఠిన చర్యలకు ఆదేశం**

**ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే**

వనపర్తి ,గోపాల్పేట మండలం జైన్ తిరుమలాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం కరెంట్ షాక్ తో పూసల చెరువులో రైతులు మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డిలకు చెందిన 8పాడి గేదెలు మృతి చెందాయిఈ క్రమంలో శనివారం ఉదయం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి తిరుమలాపురం గ్రామంలోని పాడి గేదెల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారుపాడి గేదెల మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారుకరెంట్ షాక్ తో గేదెలు మృత్యువాత పడుతున్నాయని తెలిసి కూడా నిర్లక్ష్య వైఖరి వహించిన విద్యుత్ శాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారుఎనిమిది గేదెలు మృతి చెందడంతో వాటి పిల్లలకు తల్లిపాలు లేక ఇబ్బంది పడుతున్నాయని దయచేసి ఇందుకు సంబంధించి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కోరారుఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తామని హామీ ఇచ్చారు తక్షణ సహాయంగా మద్దుల కొల్ల మల్లయ్య కు రూ.18000, భాస్కర్ రెడ్డి కి రూ.6000 నగదును అందజేశారుఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించారు గ్రామంలో మురికి కాలువలు లేవని విద్యుత్ స్తంభాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోయారుఇందుకు స్పందించిన ఎమ్మెల్యే అక్కడి నుంచి అధికారులతో మాట్లాడి వెంటనే గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారుకార్యక్రమంలో ఉమ్మడి గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలారెడ్డి, కొంకి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి..

**- ఆదర్శభావాలు కలిగిన వ్యక్తి నవీన్ యాదవ్.. అలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే జూబ్లీహిల్స్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుంది.**

**.- ప్రజలకు మంచి పనులు చేసి ఓట్లు అడుగుతున్నాం..**

**- జూబ్లీహిల్స్ అసెంబ్లీ 94వ డివిజన్ ఉప ఎన్నికల ప్రచారంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

.జూబ్లీహిల్స్ నియోజకవర్గం, షేక్ పేట నుండి, అక్టోబర్ 26:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శనివారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధి 94వ డివిజన్ లోని సీతానగర్, వినోభానగర్, ఐక్యమత్యనగర్, ద్వారకానగర్ మరియు మారుతినగర్ లలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదర్శభావాలు కలిగిన వ్యక్తి నవీన్ యాదవ్ అని, అలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే జూబ్లీహిల్స్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు మంచి పనులు చేసి ఓట్లు అడుగుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రెండేళ్లలో మేము చేసిన మంచి పనులు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నామని, బీఆర్ఎస్ మాత్రం అసత్య ప్రచారాలు చేస్తూ, సానుభూతితో ఓట్లు అడుగుతోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోపించారు.

# రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ కోపరేటివ్ జిల్లా అధికారి

మంచిర్యాల అక్టోబర్ 26 మంచిర్యాల జిల్లాలో ఏసీబీ అధికారుల దాడులు అవినీతి అధికారుల గుండెల్లో పరుగులు పెట్టిస్తున్నాయి. శనివారం మంచిర్యాల జిల్లా సహకార శాఖ అధికారి రాథోడ్ బిక్కు నాయక్ పట్టణంలోని తన నివాసం వద్ద రూ.2 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు.ఏసీబీ ఆదిలాబాద్ ఏఎస్పీ మధు తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ సహకార జిల్లా ఇన్‌చార్జి అధికారిగా పని చేస్తున్న సమయంలో అక్కడ పని చేస్తున్న ఓ ఉద్యోగి గత సంవత్సరం నవంబర్‌లో సస్పెండ్ కు గురయ్యాడు. సదరు ఉద్యోగికి సంబంధించి పెరిగిన వేతనాలు మంజూరు, సస్పెండ్ ఎత్తి వేయడం విషయంలో రూ.7 లక్షలను లంచంగా డిమాండ్ చేశాడు.మొదటి విడతగా రూ. 2 లక్షల ఇచ్చే క్రమంలో ఏసీబీ అధికారులు శనివారం ఉదయం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం మంచిర్యాల జిల్లా నస్పూర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి వారు చేయవలసిన పనులకు లంచం డిమాండ్ చేస్తే 1064 కు, 9154388963 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు కోరారు.

# ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం

**రాష్ట్రంలో రాబోయే మూడు రోజులు వర్షాలు..!**

హైదరాబాద్ అక్టోబర్ 26: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. రాగల 24 గంటల్లో వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారనుంది. తీవ్ర వాయుగుండం ఎల్లుండి ఉదయానికి తుపానుగా మారే అవకాశం ఉంది. వాయవ్య దిశలో కదిలి ఈ నెల 28 నాటికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉంది. ఈ నెల 28న కాకినాడ సమీపంలో తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉంది. తీవ్ర తుపాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వీచనున్నాయి.ఈ క్రమంలో తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

# ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదం.. దర్యాప్తులో సంచలన విషయాలు

**ఆ మొబైల్ ఫోన్లే ప్రాణాలు తీశాయా..?**

హైదరాబాద్ అక్టోబర్ 26బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా చిన్న టేకూరు వద్ద ఘోర ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. మాటలకందని ఈ విషాదంలో 19 మంది సజీవ దహనం అయ్యారు. ఈ ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. 20 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.బస్సు ప్రమాదానికి సంబంధించిన మరో కొత్త విషయం బయటకు వచ్చింది. బస్సు లగేజీ క్యాబిన్‌లో వందల సంఖ్యలో మొబైల్ ఫోన్లు ఉన్నట్లు గుర్తించారు.రూ.46 లక్షలు విలువైన దాదాపు 234 మొబైల్ ఫోన్లతో కూడిన పార్సిల్ ఉన్నట్లు గుర్తించారు. బస్సు ఢీ కొట్టగానే బైక్ పెట్రోల్ ట్యాంక్ మూత ఊడి అందులోని పెట్రోల్ మొత్తం రోడ్డుపై పడింది. బైక్‌ను బస్సు కొంతదూరం ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగాయి. ఆ అధిక వేడికి బస్సు లగేజ్ క్యాబిన్‌లో ఉన్న మొబైల్ ఫోన్ల బ్యాటరీలు ఒక్కసారిగా పేలాయి. దీంతో పెద్ద శబ్దం వచ్చింది.సాధారణంగా మొబైల్ ఫోన్ల పైభాగం ప్లాస్టిక్‌తో తయారు చేసినప్పటికీ.. బ్యాటరీలు మాత్రం లిథియంతో తయారు చేస్తారు. అవి అధిక వేడికి పేలుతాయి. కర్నూలు బస్సు ప్రమాదంలో అధిక వేడికి అవి పేలడం వల్లే ప్రమాద తీవ్రత పెరిగి, భారీ ప్రాణ నష్టానికి దారితీసిందని ఫోరెన్సిక్ బృందాలు భావిస్తున్నాయి. ఆ మంటలు లగేజీ క్యాబిన్ నుంచి పై భాగంలోని ప్రయాణికుల కంపార్ట్‌మెంట్‌కు వ్యాపించాయని.. దీంతో వారు తప్పించుకునే ఛాన్స్ లేకుండా పోయిందని పేర్కొంటున్నారు. కర్నూలు ప్రమాద ఘటనలో తీవ్రత పెరగడానికి మొబైల్ ఫోన్లే కారణమని ప్రాథమికంగా తేలింది.కర్నూలు బస్సు ప్రమాదానికి సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బస్సు యాక్సిడెంట్‌లో మరణించిన బైకర్ శివశంకర్‌కు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుత సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ప్రమాదానికి ముందు శివశంకర్ పెట్రోల్ బంక్‌కు వెళ్లాడు. అతనితోపాటు బైక్‌పై మరో యువకుడు కూడా ఉన్నాడు. ఆ సమయంలో శివశంకర్ మద్యం మత్తులో ఉన్నాడనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.శుక్రవారం తెల్లవారుజామున 2.22 గంటల సమయంలో శివశంకర్‌తో పాటుగా అతడి స్నేహితుడు కలిసి పెట్రోల్ బంక్‌లోకి వెళ్లారు. ఆ తర్వాత ఒక్కడే బైక్‌పై వెళ్లినట్టు ఆ వీడియోలో ఉంది. శివశంకర్ బంక్‌లో ఉన్న సమయంలో స్టంట్ చేయడం, తడబడుతున్నట్టుగా కూడా కనిపించింది. బైక్ స్టార్ట్ చేసి కొద్ది దూరం వెళ్లిన వెంటనే స్కిడ్ అయినట్టుగా వీడియోలో స్పష్టంగా ఉంది. దీంతో, అతడు మద్యం సేవించి ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. శుక్రవారం తెల్లవారుజామున కర్నూలు శివారులో జరిగిన కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు అగ్నికి ఆహుతైన విషయం తెలిసిందే.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీకి అవకాశం కల్పించండి

**అందరివాడు లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలి..**

**జూబ్లిహిల్స్ ఓటర్లకు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పిలుపు**

హైదరాబాద్, అక్టోబర్ 26, తెలంగాణలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల సందర్భంగా బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మోసాలు, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో దోపిడీలు జరిగాయని, ఇప్పుడు నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలతో బీజేపీకే అవకాశం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో బీజేపీ దూసుకుపోతోందని, ప్రజలు బీజేపీకే ఓటు వేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య లోపాయకారీ ఒప్పందం: దోపిడీ డబ్బును ఢిల్లీతో పంచుకుంటున్నారా?ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, "గతంలో మీరు దోచుకున్న డబ్బు విషయంలో మేం అడగం.. ప్రస్తుత మా దోపిడీని మీరు ప్రశ్నించకండి" అంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య లోపాయకారీ ఒప్పందం జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో అక్రమంగా దోచుకున్న డబ్బును ఢిల్లీ కాంగ్రెస్‌తో పంచుకుంటున్నారని బీఆర్ఎస్‌పై తీవ్రంగా విమర్శించారు. ఈ రెండు పార్టీలను ఓడించి, నిజాయితీ, విలువలతో కూడిన బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. "ఒక్కరు గెలిచినా పదిమందితో సమానంగా ప్రజలకోసం పని చేసే నాయకులు బీజేపీలోనే ఉన్నారు. ప్రజాభిమానం ఎప్పుడూ బీజేపీ వైపే" అని ఆయన అన్నారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి అపోహలు: రోడ్లు అద్దాల్లా ఉన్నాయా?రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అంటే అద్భుతమైన అభివృద్ధికి ప్రతీక అని అపోహ పడుతున్నారని, కానీ ఇంటింటి ప్రచారంలో కాలనీలు, బస్తీలు, మారుమూల పల్లెల్లో పరిస్థితి భిన్నంగా ఉందని పాయల్ శంకర్ చెప్పారు. "ఎక్కడ చూసినా 60 ఫీట్లు, 100 ఫీట్ల రోడ్లు ఉన్నాయని, రోడ్లు అద్దాల్లా ఉన్నాయని అనుకుంటున్నారు. కానీ డ్రైనేజీ పరిస్థితి దారుణంగా ఉంది. అడుగు తీసి అడుగు వేస్తే కుంగిపోతున్న నాలాలు, మంచి నీటికి ఇబ్బంది, ఎక్కడికక్కడ వేలాడుతున్న కరెంటు వైర్లు లాంటి అస్తవ్యస్త పరిస్థితి ఉంది" అని వివరించారు.పదేండ్లు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ఇప్పుడు గెలిపిస్తే చేస్తామని చెప్పడం ఏ మొహంతో చేస్తున్నారో అర్థం కావడం లేదని విమర్శించారు. అలాగే, ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి వద్దే మున్సిపల్ శాఖ ఉందని, రెండేళ్లుగా ఏమీ చేయలేదని, ఇప్పుడు గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని చెప్పడం ప్రజలు గుర్తించాలని సూచించారు.మోదీ ప్రభుత్వ అభివృద్ధి బీజేపీ గెలుపుకు కారణం: వేలకోట్ల నిధుల వివరాలునరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అందిస్తున్న వేలకోట్ల నిధుల వివరాలను గడపగడపకు తీసుకెళ్తున్నామని, ఈ అభివృద్ధి కార్యక్రమాలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తాయని పాయల్ శంకర్ తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మోసపోయాం, రెండేళ్లుగా కాంగ్రెస్ పాలన మోసాలను చూస్తున్నామని, అందుకే ఈసారి బీజేపీకే ఓటు వేస్తామని ప్రజలు చెబుతున్నారని ఆయన స్పష్టం చేశారు.2024 ఎన్నికల్లో మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు ఆదరించినట్టుగా, ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో కూడా గెలిపిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతి కార్యకర్త కదిలి వచ్చి, నియోజకవర్గంలోని ప్రతి ఓటరును కలిసి ఓటు అభ్యర్థించేలా ప్రణాళిక తీసుకున్నామని చెప్పారు.గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు అవకాశం.. ఇప్పుడు బీజేపీకి!"గతంలో బీఆర్ఎస్‌కు అవకాశం కల్పించారు.. ప్రస్తుతం కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు.. ఇప్పుడు బీజేపీకి అవకాశం ఇవ్వండి" అంటూ పాయల్ శంకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల కోసం తపనపడే బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని, ఈ ఎన్నికలు తెలంగాణ రాజకీయాల్లో మలుపు తిరిగేలా ఉన్నాయని ఆయన అన్నారు. ఉపఎన్నికలు నవంబర్ 11న జరగబోతున్నాయి.

# బీసీలను అవమానిస్తున్న బిఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**బిఆర్ఎస్ పై 15 బీసీ సంఘాల ఫైర్**

హైదరాబాద్ అక్టోబర్ 26,ఇంకోసారి బీసీలను రౌడీలు అంటే అగ్రకుల నాయకులకు బుద్ధి చెబుతాం అని బిఆర్ఎస్ పై 15 బీసీ సంఘాలు హెచ్చరించాయి తెలంగాణ రాష్ట్రంలో బీసీలను అవమానించడం టిఆర్ఎస్ పార్టీ అలవాటుగా చేసుకుందని ఇందుకు నాటి ప్రొఫెసర్ జయశంకర్ నుండి మొదలుకుంటే నేటి నవీన్ యాదవ్ వరకు టిఆర్ఎస్ పార్టీ అహంకారం ఆధిపత్యంతో అవమానిస్తున్నది బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ టీఆర్ఎస్ పార్టీపై ఫైర్ అయ్యారు నేడు హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో 15 బీసీ సంఘాల నేతలు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉన్నత విద్యావంతుడు బిసి సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్,ఆ పార్టీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ ఒక రౌడీ కి టికెట్ కేటాయించిందని వారు అనడాన్ని బీసీ సంఘాలుగా తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు రాజకీయ నిరుద్యోగి ఉన్న కేసీఆర్ కు తెలంగాణ భావజాల ఉద్యమాన్ని అందించిన ప్రొఫెసర్ జయశంకర్ తన సొంత ఇంటి నే టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి కేటాయించిన కొండ లక్ష్మణ్ బాపూజీ, కెసిఆర్ కు రాజకీయంగా అండదండలు అందించిన టైగర్ నరేంద్ర, దేశిని చిన్న మల్లయ్య నుండి ఈటల రాజేందర్ వరకు వారిని ఉపయోగించుకుని తర్వాత అవమానకరమైన రీతిలో వ్యవహరించిన పార్టీ టిఆర్ఎస్ అని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు భూ కబ్జాలకు పాల్పడి సెటిల్మెంట్లకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచి అనేకమంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ల పై అక్రమ కేసులు బనాయించి అందరి జీవితాలతో ఆటలాడుకునీ ఇద్దరు భార్యలతో రోడ్డుకెక్కి, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని తన్నుకొని దౌర్జన్యానికి పాల్పడిన మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ వాళ్ల దృష్టిలో మంచోడు, పేద ప్రజలకు అండగా నిలబడి అందరి కష్టసుఖాల్లో ఒకరిగా జీవించి తమ వృత్తిని నమ్ముకుని నిజాయితీగా జీవించిన బీసీ బిడ్డలైన చిన్న శ్రీశైలం యాదవ్, ఆయన కుమారుడు నవీన్ యాదవులను మాత్రం టిఆర్ఎస్ నేత కేసిఆర్ రౌడీ షీట్ లుగా పేర్కొనడం తెలంగాణ రాష్ట్రంలోని రెండున్నర కోట్ల మంది బీసీలను అవమానించడమేనని, బీసీల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ దొరతనంతో కెసిఆర్ వ్యవహరిస్తున్నారని శ్రీనివాస్ గౌడ్, మండిపడ్డారు బీసీలపై కేసీఆర్ కు చిత్త శుద్ధి ఉంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీలకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు తమకున్న బీసీ వ్యతిరేక భావనతో అనేక కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతూ బీసీలను బట్ట కాల్చి మీద వేసే కార్యక్రమం చేస్తూ బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా బీసీలు అసెంబ్లీలో అడుగుపెట్టకుండా కుట్ర చేస్తున్నారని బీసీలంతా ఏకమై వారి కుట్రలను ఎండగట్టి ఓటు అనే ఆయుధం ద్వారా టిఆర్ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో బుద్ధి చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు దొంగే,దొంగ, దొంగ.. అని అరిచినట్టు అగ్రకులాలలో ఉన్న అసలైన రౌడీలు గుండాలు భూకబ్జాదారులు నేరస్తులు గురివింద గింజలగా బీసీలను రౌడీషీటర్లుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు, బీసీలపై టిఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోకపోతే బీసీలే ఏకమై బిఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గోరి కట్టనున్నారని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ ఏ కులాల అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం బాగయ్య, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు కేపీ మురళీకృష్ణ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధీటి మల్లయ్య, విశ్వబ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు కవుల జగన్నాథం, గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ, సమత యాదవ్, లచ్చయ్య గౌడ్, గూడూరు భాస్కర్ మేరు, నరసింహ చారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ సిబ్బంది గ్రామాలలో సందర్శిస్తారు.

**సిపి ఎస్.యం. విజయ్ కుమార్**

సిద్దిపేట ,పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా 27-10-2025 మరియు 28-10-2025 రెండు రోజులు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న గ్రామాలలో పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శిస్తారు. గ్రామస్తులు గ్రామంలో ఉన్న సమస్యల గురించి తెలియపరచాలి. ఏవైనా పరిష్కరించగలిగే సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుంది. వేరే డిపార్ట్మెంట్ కు సంబంధించిన సమస్యలు ఉంటే సంబంధిత డిపార్ట్మెంట్ కు నివేదించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ ఎస్. యం. విజయ్ కుమార్ ఒక కటనలో తెలిపారు.

# ట్రాఫిక్ పరంగా వాహన దారులకు ఇబ్బంది కలగకుండా చూడటమే తమ కర్తవ్యమ్

**ఉదయం వేళల్లో మద్యం త్రాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు**

**వారంలో మూడు రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్ (ఆర్ఓపి )ప్రోగ్రాములు**

**వ్యాపారస్తులు వారికి కేటాయించిన ప్లేస్ లోనే వ్యాపారం చేసుకోవాలి**

**వాటిని అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

**చిలకలగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టీ.జగన్ రెడ్డి హెచ్చరిక**

హైదరాబాద్ అక్టోబర్ 26,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి శిక్షలు తప్పవని చిలకలగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టీ.జగన్ రెడ్డి హెచ్చరించారు. చిలకలగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు చేపట్టిన నేపధ్యం లో ఆయనను కలిసిన మీడియా తో మాట్లాడారు. చిలకలగూడ పరిదిలో చిలకలగూడ, ఆలుగడ్డ బావి, మెట్టు గుడా ప్రాంతాలు ప్రదాన ట్రాఫిక్ సమస్యాత్మక ప్రాంతాలని, రైల్ నిలయం బ్రిడ్జ్ గుండా అటు చిలకలగుడా నుండి వచ్చే వాహనాల వళ్ళ ఒక్కోసారి బ్రిడ్జ్ లవద్ద ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని అలాంటి సమయం లో అప్రమత్తమై తమ సిబ్బంది తో ట్రాఫిక్ ను క్లియర్ చేస్తూ వాహన దారులకు ఇబ్బంది కలుగ కుండా చేస్తున్నట్లు తెలిపారు.అంతే కాకుండా సికింద్రాబాద్ ?యాదగిరిగుట్ట- వరంగల్ కు వెళ్ళే రహదారి ఇదే కావున విఐపి ల మూమెంట్లు ఉంటాయని,అలాంటి సమయాల్లో ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా ట్రాఫిక్ ను నియంత్రించు తున్నట్లు తెలిపారు.ప్రతినిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో కానిస్టేబుల్ హోంగార్డులు అక్కడ ఉండి ట్రాఫిక్ ను సాఫీగా వెళ్లే విధంగా కృషి చేస్తున్నామన్నారు ప్రధాన చౌరస్తాలో అంబులెన్స్ వచ్చిన సమయంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటే ఆయన సాఫీగా వెళ్లిపోయే విధంగా ప్రజలు తీసుకుంటున్నామని అంబులెన్స్ వెళ్లిపోయాక మళ్ళీ యధావిధిగా ట్రాఫిక్ రాకపోకలు కొనసాగిస్తున్నామన్నారు. పై అధికారుల ఆదేశం మేరకు వారంలో మూడు రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్ (ఆర్ఓపి )ప్రోగ్రామును చేపడుతున్నట్లు తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్ సాయంత్రం,రాత్రి వేలల్లో కాకుండా మధ్యాహ్నం ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు కుడానిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సంబంధించి ఏర్పడిన ప్రధాన ఏర్పడిన సమస్యలుంటే నేరుగా తనను గా సంప్రదించవలసిన ఆయన కోరారు.. వ్యాపారస్తులు వ్యాపారస్తులకు కేటాయించిన ప్లేస్ లోనే వ్యాపారం చేసుకోవాలన్నారు వాటిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో తమ సిబ్బంది సహకారాలు సమృద్ధిగా ఉన్నాయని అన్నారు

# అధికారులు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలి

రాయచోటి, అక్టోబర్ 26 :రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వరదలు మరియు భారీ వర్షాల విపత్తు నిర్వహణ పై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్ లు, మండల అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రానున్న మూడు రోజులు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నమయ్య జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఇవ్వడం జరిగిందని, ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి అందరూ ఉద్యోగులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా రెవెన్యూ శాఖ డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులందరినీ అప్రమత్తంగా ఉండేలా చూడాలని, శిధిలావస్థలో ఉన్న భవనాలను, పాఠశాలలను గుర్తించి, ఆ ప్రదేశంలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఎత్తైన ప్రదేశాలను సురక్షితమైన ప్రదేశాలను ముందుగానే గుర్తించి ముందు జాగ్రత్త ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. గ్రామ పరిధిలో ఉన్న వాగులు, వంకలు ప్రవాహ తీవ్రతను ముందుగానే గుర్తించి ఎటువంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ ఇతర మండల పంచాయతీ శాఖల అధికారుల పరిధిలో ఆటోలో మైకల ద్వారా, దండోరా రూపంలో ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజు వర్షపాత నమోదును ఎప్పటికప్పుడు మండల జిల్లా స్థాయిలో తెలిసే విధంగా చూడాలని సంబంధిత శాఖను ఆదేశించారు. భారీ వర్షం కారణంగా పశువులు, గొర్రెలు, మేకలను వాగులు వంకలు దాటే సమయంలో పై నుండి వరద నీరుని ప్రవహించే ప్రదేశాలలో వెళ్లకుండా పశువుల కాపర్లు చూసే విధంగా వారికి అవగాహన కల్పించేలా పశుసంవర్ధక శాఖ అధికారులు, గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు పనిచేయాలన్నారు. కోతకు వచ్చిన పంటలను వాయిదా వేసుకునేలా, పండించిన ధాన్యాన్ని భద్రపరిచే విధంగా రైతులకు మండల, జిల్లా స్థాయిలో ఉన్నటువంటి అధికారులు అవగాహన కల్పించి ఎలాంటి పంట నష్టం జరగకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. కుంటలు, చెరువులు 80 శాతం నిండిన చెరువులను గుర్తించి ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షించి వాటిని గుర్తించి జిల్లా స్థాయి అధికారులకు ఎప్పటికి అప్పుడు సమాచారాన్ని చేరవేయాలని, అలాగే ఆ చెరువులకు గండి పడే ప్రదేశాలను గుర్తించి, ఇసుక బస్తాలను ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఏర్పాట్లును ప్రతి మండల స్థాయిలో చేసుకోవాలని, ముందస్తుగా మండల గ్రామ స్థాయిలో జెసిబి ఓనర్ల ఫోన్ నెంబర్లను సేకరించి వారు అన్నివేళలా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామ మండల స్థాయి అధికారులకు తెలిపారు. అన్ని రిజర్వాయర్ లలో నీటి నిల్వలపై నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. ఆరోగ్యశాఖ వారిని జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండేలా చూడాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటిని అరికట్టుటకు తగు జాగ్రత్తలు తీసుకొని, మందుల కొరత లేకుండా చూడాలని, సురక్షిత శిబిరాలను ఏర్పాటు చేసే ప్రాంతంలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీలలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తొందరలో డెలివరీ అయ్యే గర్భిణీ స్త్రీలను దగ్గరలో ఉన్న వారిని అత్యవసరమైతే పీహెచ్సీలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని వైద్య శాఖ అధికారులు ఆదేశించారు. ముందస్తు సురక్షిత ప్రాంతాలను ఎంపిక చేసే ప్రదేశాలలో అవసరమైతే ప్రజలను ఆ ప్రాంతాలలో ఉంచే సమయంలో స్త్రీలకు, పురుషులకు ప్రత్యేక ఏర్పాట్లు, వారికి భోజన, త్రాగునీటి సౌకర్యం సానిటేషన్ తదితర ఏర్పాట్లకు బాధ్యత గల సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, పంచాయితీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మరియు ఇతర శాఖల వారితో సమన్వయం చేసుకొని అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ, వారికి కావలసిన మందులు ఉండేలా చూడాలన్నారు. పాఠశాలలలో , పాత భవనాలను గుర్తించి పిల్లలకు సురక్షితంగా ఉండేలా చూడాలన్నారు. తల్లితండ్రులు పిల్లలను చెరువులు,కుంటలు,కాలువలలో నీరు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఈతకు వెళ్లకుండా చూడాలని అన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరా సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే దాని పరిష్కరించే విధంగా చూడాలన్నారు. మండల, గ్రామ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను, వాగులు, వంకలు సమస్యాత్మకమైన ప్రదేశాలను గుర్తించే విధంగా మండల గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నివేదికలను సంబంధిత పై అధికారులకు చేర్చలన్నారు.మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తూ ఏలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా కావలసిన ఏర్పాట్లను, కావలసిన పరికరాలను, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను, గజ ఈతగాళ్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పోలీసు, అగ్నిమాపక అధికారులకు ఆదేశించారు.ప్రతి శాఖ లో జిల్లా అధికారులు నియోజకవర్గ స్థాయి, మండల స్థాయిలో ప్రత్యేక టీములుగా ఏర్పాటు చేసి ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా వారి సెల్ నెంబర్లను కంట్రోల్ రూమ్ నందు నమోదు చేసి ఉంచాలని తెలిపారు.గ్రామ, మండల స్థాయిలలో ప్రజలకు త్రాగునీటికి వర్ష భావ పరిస్థితుల్లో కరెంటుకోత ఏర్పడితే వాటిని నివారించేందుకు చర్యల్లో భాగంగా గ్రామ, మండల, పట్టాణ ప్రాంతాలలో త్రాగునీటి ట్యాంకులను ముందుగానే శుభ్రం చేసి వాటిని పూర్తిస్థాయిలో నింపాలని, అవసరం ఉన్నచోట జనరేటర్ సహాయంతో నిరంతరం నిరుఅదించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గుంతలు, కాలువలు, వాగులు వంతెనలు వద్ద అధికంగా ప్రవహించే ప్రాంతాలలో , అలాగే పట్టణ ప్రాంతాలలో నాళాలలో గుంత ఎక్కువగా ఉన్న ప్రాంతంలో, వాహనాల మళ్లింపు ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్లు ఇతర సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని, ఏదైనా ప్రమాదం, విపత్తు సంభవించే అవకాశం ఉన్న జరిగిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ కూడా తెలియజేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి , డిఆర్ఓ మధుసూదన్ రావు, అడిషనల్ ఎస్పీ మనోజ్ రామ్ నాథ్ హెగ్డే, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ , డిపిఓ , వ్యవసాయ శాఖ , డిఎంహెచ్ఓ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పశుసంవర్ధక శాఖ హార్టికల్చర్ అధికారులు,తహశీల్దార్లు, ఓఅలు, ఓఖఆూలు, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, ఖఖీ, ఖీడః, ఖీచిూ, నీటిపారుదల, విద్యుత్, పంచాయతీ, అగ్నిమాపక శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కిచక ఉపాధ్యాయుని సస్పెండ్ చెయ్యాలి

### ఫోక్సో కేసు వెంటనే నమోదు చేయాలి

### విద్యార్థి సంఘాలు

బ్రహ్మంగారిమతం , విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు మానవ మృగంలా మారి విద్యార్థి నీలపట్ల లైంగిక వేధించిన బ్రహ్మంగారిమఠం కందిమల్లాయపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణమూర్తిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రోగ్రెస్టివ్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్ లు డిమాండ్ చేశారు. కిచక ఉపాధ్యాయిని సస్పెండ్ చేయాలని కోరుతూ శనివారం బ్రహ్మంగారి మఠం మండలం విద్యాశాఖ అధికారి పుల్లయ్య గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... బ్రహ్మంగారిమఠంలోని కందిమల్లాయపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రాధాకృష్ణమూర్తి అదే పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు విద్యార్థినిలు తమ దృష్టికి తీసుకొచ్చారని వారు తెలిపారు. విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు అభం శుభం చెలియని చిన్నారులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తుండటం దారుణమన్నారు. 62 సంవత్సరాల వయసుస్సులో చిన్నారులతో అసభ్యకరంగా ప్రవర్తించి సభ్యసమాజం తలదించుకొనేలా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిపై వెంటనే ఫోక్సో కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి ఉద్యోగం నుండి తొలగించారని వారు డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తించించటమే కాక స్థానిక రాజకీయ నాయకులతో రాజి ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామని వారు హెచ్చరించారు.

## నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల విభజనకు సహకరించండి.

### నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఎన్.మౌర్య.

తిరుపతి, 167 తిరుపతి నియోజకవర్గ పరిధిలో 1200 కంటే ఎక్కువ ఓట్లు కలిగిన కేంద్రాలను విభజించేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతిపాదనలను పరిశీలించిన కమిషనర్ సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి తెలిపారు. తెలిపారు. నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల్లో నాలుగు పోలింగ్ కేంద్రాల పేరు మార్పు చేయనున్నామని తెలిపారు. మొత్తం 274 పోలింగ్ కేంద్రాల్లో 89 పోలింగ్ కేంద్రాల్లో 1200కు మించి ఓటర్లు ఉన్నందున ఆ ఓట్లను విభజించి 84 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో డిలీషన్ మరియు కలపడం వంటివి ఏమి లేవని తెలిపారు. వీటన్నింటికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సమ్మతం తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువతలో స్ఫూర్తి నింపనున్న సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్

గుంటూరు,అక్టోబర్ 26,ఈనెల 31న గుంటూరులో సర్దార్ఏ150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర యువతలో స్ఫూర్తి నింపనున్నదని మేరా యువ భారత్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ దాస్ ప్రసాద్ అన్నారు.భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ గుంటూరు శనివారం మేరా యువ భారత్ కార్యాలయం లో ఈ నెల 31న గుంటూరులో నిర్వహించనున్న సర్దార్ఏ150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర పై విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మైభారత్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ దాస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ మేరా యువ భారత్ నేతృత్వంలో దేశ వ్యాప్తంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు,విభజిత భారతాన్ని ఏకతా సూత్రంలో కట్టిన సర్దార్ పటేల్ నాయకత్వ ఆదర్శాలను “ఏక్ భారత్ ? ఆత్మనిర్భర్ భారత్” గా యువత తమ జీవన విధానంలో అనుసరించమని ప్రేరేపించడం ఈ కార్యక్రమ లక్ష్యం అని ఆయన అన్నారు. అలాగే ఈయూనిటీ మార్చ్ కార్యక్రమంలో యువత, విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మేరా యువ భారత్ గుంటూరు జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ మై భారత్ గుంటూరు మరియు జిల్లా పరిపాలన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 31 ఉదయం 9 గంటలు జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ నుంచి ప్రారంభమై గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజ్ వరకు జరగనున్నదని తెలిపారు. అలాగే అక్టోబర్ 6న, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మాన్సుఖ్ మాండవియా, మేర యువ భారత్ పోర్టల్ ద్వారా ప్రారంభించిన సర్దార్ఏ150 యూనిటీ కాంపెయిన్లో భాగముగా సోషల్ మీడియా రీల్ పోటీ, నిబంధ రచనా పోటీ,సర్దార్ఏ150 యువ నాయకుల కార్యక్రమంలో పాల్గొని ఎంపికైన 150 మంది విజేతలుకు, జాతీయ పాదయాత్రలో పాల్గొనే అవకాశం కలుగుతుందని తెలిపారు.రాష్ట్ర ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మద్దినేని సుధాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎన్ ఎస్ ఎస్ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. బి జె పి జిల్లా ప్రధాన కార్యదర్శి భాజరంజీత్ రామ కృష్ణ మాట్లాడుతూ యువత ఈ చారిత్రక కార్యక్రమంలో భాగస్వాములై, ఏకతా ? ఆత్మనిర్భర్ ? వికసిత్ భారత్ సాధనలో తమ స్ఫూర్తిదాయక పాత్రను చాటుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ గుంటూరు జిల్లా నోడల్ ఆఫీసర్ డా.జె వి సుధీర్ కుమార్, మై భారత్ గుంటూరు అకౌంటెంట్, ప్రొగ్రమ్మె అసిస్టెంట్ వి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి..!

### టెలికాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్

కడప, రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రాజెక్టుల జలాశయాలు, నదీ పరివాహ ప్రాంతాలు, చెరువులు,కాలువలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యం లో జిల్లా లో పరిస్థితులపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా స్థాయి,క్షేత్ర స్థాయి అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా లో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గట్ల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు, వంకలు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చిన్నపిల్లలు, యువకులు అత్యుత్సాహంగా కాలువలు, కుంటలు, చెరువులకు ఈతకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ,మండల, సచివాలయ, గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి వారి ప్రధాన కార్య స్థానాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల ధాటికి జిల్లాలోని కుందూ, పెన్నా పరివాహక ప్రాంతాలతో పాటు మరి కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయన్నారు. అందుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని ప్రాథమిక అంచనా వేస్తున్నారన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎక్కడా ప్రాణ నష్టం జరగలేదని, అంతే కాక మరికొన్ని చోట్ల గ్రామీణ రోడ్లు, కొన్ని నిర్మాణాలు పాక్షికంగాదెబ్బతిన్నాయన్నారు.వ్యవసాయ,ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై రైతులను అప్రమత్తం చేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.తుఫాను ఇంకా కొనసాగుతుండడంతో జిల్లాలో ఎక్కడా పాడి సంరక్షణకు, పశు నష్టం జరగకుండాపశుసంవర్ధక సహాయకులు బాధ్యత వహించాలని పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే.. వెంటనే దానిని పునరుద్ధరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విపత్తు సమయంలో ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది మరింత బాధ్యతతో వారి విధులను నిర్వర్తించాలన్నారు.ముందస్తు జాగ్రత్తగా తాత్కాలిక షెల్టర్లను సిద్ధం చేసుకోవాలని మండల తహశీల్దార్లను ఆదేశించారు.

## శిక్షల శాతం పెంచడమే లక్ష్యంగా కడప జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్షా సమావేశం

### జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ .,

### కేసుల్లో నిందితులకు శిక్షలు పడి బాధితులకు సరైన న్యాయం అందేలా పోలీసుల సహకారంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కృషి చెయ్యాలి

కడప బ్రహ్మంగారి మఠం , జిల్లా లో నమోదు అయ్యే ముఖ్యమైన కేసులలో ముద్దాయిలను రిమాండ్ చేసే విషయం లోను, రిమాండ్ ఖైదీలను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టులో హాజరు పరిచే విషయమై, అదే విధంగా కేసు విచారణ సందర్భంగా ఎదురయ్యే న్యాయ పరమైన సమస్యల గురించి, జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదై కోర్టుల్లో వివిధ దశల్లో పెండింగ్ ట్రయల్ కేసులు మరియు అక్విటల్ కేసులు సంబంధించిన పలు విషయాలపై, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్పీ గారు జిల్లా లో నమోదైన ముఖ్యమైన కేసులలో దర్యాప్తులు మొదలు నుండి కోర్టులలో ఆ కేసులు పూర్తి అయ్యేంతవరకు వచ్చే విషయాల పై, సాంకేతిక లోటుపాట్లతో కోర్టులో కేసులు వీగిపోకుండా నిందితులకు శిక్షలు పడేందుకు తీసుకోవలసిన చర్యలు, కేసులు ఫైలింగ్ చేసే విధానం తదితర విషయాలను చర్చించారు. తీవ్రమైన నేరాల్లో కోర్టు విచారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియ చేసారు. అలాగే కేసుల నమోదు నుండి, వ్యవస్థీకృత నేరాల దర్యాప్తులు, సాక్ష్యాల సేకరణ, ప్రాపర్టీ సీజ్ మరియు అట్టాచ్మెంట్, కోర్ట్ లలో ట్రయల్ జరిగే సమయంలో తలెత్తే సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నివృత్తి చేశారు.పోలీస్ అధికారులు కేసుల దర్యాప్తులు, ట్రయల్స్ ను వేగవంతం చేయాలని, నిందితులకు సంబంధించిన వారెంట్లు, సమన్లను సత్వరమే అమలుపరచి, సాక్షులను సరియైన బ్రీఫింగ్ తో కోర్టు లో హాజరు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, కోర్ట్ ట్రయల్ ప్రతి దశలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మరియు పోలీసు అధికారులు సమన్వయంతో గుడ్ ట్రయల్ మానిటరింగ్ చేస్తూ కేసుల్లో శిక్ష పడే విధంగా పని చేయాలని కోరారు. కోర్టు లైజన్ సిబ్బంది పోలీసు స్టేషన్కు, న్యాయస్థానాల మధ్య అనుసంధానంగా వ్యవహరిస్తూ నిబద్ధతతో పనిచేయాలని, కోర్టుకు సంబంధించిన ఎలాంటి రికార్డులు పెండింగ్లో పెట్టవద్దని, ఎప్పటికప్పుడు రికార్డులను చెక్ చేసుకోవాలని సూచించారు. ఎప్పుడైతే నేరం చేసిన వారికి శిక్ష పడుతుందో అప్పుడే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తద్వారా ప్రజలకు పోలీసులపై, న్యాయస్థానంపై నమ్మకం కలుగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ఖదీరున్ బీ, కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్ రెడ్డి, జిల్లాకు సంబందించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మరియు కోర్టు మానిటరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటోమొబైల్ రంగంపై అవగాహన సదస్సు (ఇండస్ట్రియల్ విజిట్)...

### అవగాహన కల్పించిన 9, 10 వ తరగతుల విద్యార్థినీవిద్యార్థులు..

అరకులోయ సభ్యసమాజంలో ఇప్పుడున్న పరిస్థితులు నడిపిస్తున్న యాంత్రీకరణ జీవన విధానాల పట్ల ఆటోమొబైల్ రంగం ఏవిధమైన కార్యాచరణ ప్రణాళికలు రూపకల్పన చేసుకుంటున్న పరిణామాలను విద్యార్థినీవిద్యార్థులకు ఎంత చక్కటి ఉదాహరణలతో జ్ఞానాన్ని ప్రతిపాదిస్తూ ప్రభుత్వ అధికారిక పాఠశాలలో పరిశ్రమల నైపుణ్యతను విద్యార్థినీవిద్యార్థులకు తెలియజేసిన తీరును అత్యుత్తమమైనది అంటూ ఈ పరిశ్రమల శాఖ అధికారులు సంతృప్తినిస్తూ పాఠశాల అధ్యాపకులను అభినందించి విద్యార్థులకు వికాస జ్ఞానాన్ని అలవరుచుకుని నడుకునేలా జీవన వ్యవస్థ మనుగడ సాగించేలా చూడాలని ప్రతిపాదన చేసియున్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో అరుకులోయ మండల ప్రభుత్వ స్థానిక బోయ్స్ స్కూల్ రవ్వలగూడ విద్యార్థుల అవగాహన అరకులోయ ఆటో మొబైల్ సర్వీసు యూనిట్ సెంటర్ అవగాహన కల్పించిన హెడ్ మాస్టర్ టి నాగేశ్వరరావు ఒకేషనల్ టీచర్ జడ్డు చిరంజీవి నాయుడు పాల్గొన్నారు

## పరుగు పందెంలో సత్తా చాటిన సింహాద్రి భారీగా ఊరేగింపు .

అరకులోయ ,అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలంలో భారతదేశం తరపున ఇండోనేపాల్ ఇంటర్నేషనల్ చాంపియన్షిప్ లో 5 కిలోమీటర్ల పరుగు పందెంలో విజయం సాధించిన కోనేపు సింహాద్రి తండ్రి కొండబాబు కించు మండ పంచాయితీ కంబవలస గ్రామము డుం బ్రిగుడ మండల చేదిన కొనేపు సింహాద్రి కు× భారత్ మాతాకీ జై భారత తరపున బంగారు పతకం తెచ్చిన సింహాద్రి కి జై .అంటూ నినాదాలతో కుటుంబీకులు విద్యార్థులు నాయకులు ద్వారా భారీ ఎత్తున డుంబ్రిగూడ మండలం కేంద్రంలో ఊరేగింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మాట్లాడుతూ ఇటువంటి బంగారు పతకలు మరెన్నో సాధించాలని కోరుతూ ఈ సందర్భంగా జ నసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ కార్యదర్శి బంగురు రామదాస్ మాట్లాడుతూ భారతదేశం తరపున నేపాల్ ఇండోనేషియన్ యూత్ క్రీడా ఛాంపియన్ లో భారత తరపున9తేదీ 2025న విజయం సాధించడం గిరిజన ఆదివాసి బిడ్డ కోనేపూ సింహాద్రి తండ్రీ కొండబాబు తల్లి అప్పలమ్మ కుమారుడు గిరిజనులు ద్వారా నేపాల్ లో ఏడు దేశాల మధ్య పరుగు పందెంలో మొదటి స్థానం బహుమతీ బంగారు పతకం తీసుకురావడం భారతదేశానికే గర్వించదగ్గ విషయం గిరిజనులు కూడా గర్వించే విషయమని ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ కార్యదర్శి బంగురు రామదాసు తెలిపారు ఈ యొక్క కార్యక్రమానికి పాల్గొన్నవారు జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి . బంగురు రామదాసు జనసేన పారీ టిడిపి యువ నాయకుడు.కొర్ర దామోదర్ టిడిపి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ పాంగి సుబ్బారావు టిడిపి మండల కోశాధికారి గొల్లూరి ప్రసాద్ కుటుంబీకులు గ్రామస్తులు నాయకులు జనసేన పార్టీ అరకు నియోజకవర్గం నాయకులు కుటుంబీకుల పాల్గొన్నారు

# వీటిని తింటే మీ లివర్ పాడైపోతుంది... జాగ్రత్త!



మానవ శరీరంలో కాలేయం అత్యంత ముఖ్యమైన అవయవం. కాలేయం మన శరీరంలో టాక్సిన్స్ ను బయటకు పంపించడంలో, జీర్ణక్రియకు తోడ్పడటం లో కీలక భూమిక పోషిస్తుంది.అటువంటి కాలేయం ఆరోగ్యంగా ఉంటే మనం కొంతమేర ఆరోగ్యవంతులుగా ఉన్నట్టే. కాలేయానికి కొన్ని ఆహారాలు ప్రమాదకరం. మనకు తెలియకుండానే కొన్ని రకాల ఆహారాలు తినడం వల్ల కాలేయం దెబ్బతింటుంది. ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. కాలేయం ఆరోగ్యం కోసం ఇవి తినకండి కాలేయం ప్రమాదం బారిన పడకుండా ఉండాలంటే ఏమి తినకూడదో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. కాలేయం ప్రమాదం బారిన పడకుండా ఉండాలంటే కృత్రిమ స్వీటెనర్లు తినకూడదు. ఫ్రెంచ్ ఫ్రైస్, ఫ్రైడ్ చికెన్ వంటి నూనెలో వేయించిన పదార్థాలను తినకుండా ఉంటేనే మంచిది. కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే ఫాస్ట్ ఫుడ్స్ జోలికి వెళ్ళకూడదు. అంతే కాదు గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉన్న పదార్థాలను తినకుండా ఉండాలి. కాలేయంపై ప్రతికూల ప్రభావాలు చూపించే ఆహారాలు ఇవే ఫ్రక్టోజ్ ఎక్కువగా ఉండే ఫుడ్ లు కాలేయం పైన ప్రతికూలమైన ప్రభావాన్ని చూపిస్తాయి. ఇవి కాలేయంలో కొవ్వు పేరుకు పోవడానికి కారణమవుతాయి. ఇక కాలేయం ఆరోగ్యంగా ఉండాలని భావించేవారు రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మీట్ తినకుండా ఉండాలి. స్నాక్స్, సోడాలు, కూల్ డ్రింక్స్, కచప్ వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇవి కాలేయంలో కొవ్వు పేరుకు పోవడానికి కారణమవుతాయి. ఇవి తింటే కాలేయం పాడవుతుంది కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే నెయ్యి, వెన్న, అధిక కొవ్వు ఉన్న పాల ఉత్పత్తులు వంటి వాటికి దూరంగా ఉండాలి. వీటి వల్ల కూడా కొవ్వు పెరుగుతుంది. ఇది సిరోసిస్ వ్యాధికి దారితీస్తుంది. లివర్ ఆరోగ్యం కోసం పచ్చి మాంసాన్ని తినకుండా ఉండాలి. తక్కువ వండిన మాంసాన్ని కూడా తినకుండా ఉంటేనే మంచిది. కూరగాయలను పచ్చిగా తినటం కూడా కాలేయం పైన అదనపు భారానికి కారణమవుతుంది.కీలకమైన వీటిని మర్చిపోయి ఉంటారు ఆల్కాహాల్ కన్నా ఈ ఆహారాలే కాలేయానికి డేంజర్ కూరగాయలను, ఆకుకూరలను సరిగా కడగకుండా తినడం కూడా లివర్ ఇన్ఫెక్షన్ కు దారితీస్తుంది. ఇక ఆల్కహాల్ తీసుకోవడం లివర్ ను పాడు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆల్కహాల్ కంటే పైన పేర్కొన్న ఆహారాలు మరింత డేంజర్. లివర్ ఆరోగ్యంగా ఉండాలని భావించే వారు వీటిని తినడం మానేయండి.

## డైట్, వ్యాయామం చేసినా బరువు తగ్గట్లేదా? కీలకమైన వీటిని మర్చిపోయి ఉంటారు

ఒబేసిటీ ఇప్పుడు ప్రతి ఒక్కరు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య. ఒబేసిటీతో సమాజంలో చాలామంది బాధపడుతున్నారు. ఇక ఒబేసిటీ కారణంగా వస్తున్న అనారోగ్య సమస్యలతో కష్టాలు పడుతున్నారు. బరువు తగ్గడం కోసం చాలామంది డైట్, వర్కౌట్లు తెగ చేస్తున్నారు. ఎటువంటి ఆహారం తింటే బరువు పెరగకుండా ఉంటాం? ఎటువంటి వర్కౌట్లు చేస్తే ఓవర్ వెయిట్ ను కంట్రోల్ చేస్తాం? వంటి అనేక అంశాల పైన ఫోకస్ చేస్తున్నారు. బరువు తగ్గాలని డైట్, వ్యాయామం చేసినా ఫలితం లేదా ? బరువు తగ్గడం కోసం క్యాలరీలు తక్కువగా ఉండే ఆహారాన్ని, ప్రోటీన్, ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారాలను తింటున్నారు. ఇక ఈ ఫుడ్స్ తో డైట్ పాటిస్తూ బరువు తగ్గుతామని తెగ తాపత్రయ పడుతున్నారు. అంతేకాదు బరువు తగ్గడం కోసం రెగ్యులర్ గా శారీరక వ్యాయామాలు కూడా చేస్తున్నారు. అయినప్పటికీ చాలామంది బరువు మాత్రం తగ్గడం లేదు. బరువు తగ్గాలంటే ఇవి కీలకం ఇన్ని చేసిన బరువు ఎందుకు తగ్గడం లేదు అని ఆలోచించే వారికి, ఈ రెండు మాత్రమే కాదు మరికొన్ని అంశాలపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు వైద్య నిపుణులు. బరువు తగ్గాలనుకునే వారికి నిద్ర చాలా ముఖ్యమని, ప్రతిరోజు ఏడు గంటల నుంచి ఎనిమిది గంటల పాటు నిద్రపోయిన వారు ఆరోగ్యంగా ఉంటారని, బరువు తగ్గడానికి అవకాశం ఉందని చెబుతున్నారు. వెయిట్ లాస్ కావాలంటే ఇలా చెయ్యండి సరైన నిద్ర లేకపోతే హార్మోన్ల అసమతుల్యత పెరిగి, బరువు తగ్గకపోగా పెరిగే రిస్కు ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇక వెయిట్ లాస్ కావాలనుకునేవారు మానసిక ఒత్తిడి నుండి కూడా బయట పడాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఒత్తిడి ఎక్కువగా ఉన్నవారికి ఆకలి పెరుగుతుంది. దీనివల్ల వారికి కొవ్వు పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే బరువు తగ్గాలి అనుకునేవారు ఒత్తిడి తగ్గేలా ధ్యానం, యోగ, బ్రీతింగ్ ఎక్సర్సైజులు చేయాలి. వీటిపై ఫోకస్ చేస్తే బరువు తగ్గుతారు ఇక బరువు తగ్గాలనుకునే వారు రోజు తగినంత మోతాదులో నీటిని తాగాలి. శరీరం డీహైడ్రేషన్ కాకుండా చూసుకోవాలి. ఆహారాన్ని వేగంగా కాకుండా నెమ్మదిగా నమిలి తినాలి. దీనివల్ల ఆహారం బాగా జీర్ణం అవుతుంది. తినే సమయాలలో వేరే విషయాల పైన దృష్టి పెట్టకూడదు. ఎంత తింటున్నామనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. వీటి మీద కూడా ఫోకస్ చేస్తే బరువు ఈజీగా తగ్గుతారు.



## సరిగ్గా నిద్ర పోవటం లేదా? అయితే మీకు ఈ రోగాలు గ్యారెంటీ!

ప్రస్తుత సమాజంలో విపరీతమైన పని ఒత్తిడి, సరైన జీవన శైలి లేకపోవడం, మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలతో జనాలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అలాంటి ఇబ్బందులలో ఇన్సోమ్నియా కూడా ఒకటి. ఇన్సోమ్నియా అంటే నిద్ర లేకపోవడం, సరిగ్గా నిద్ర పోలేక పోవడం. ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నిద్ర చాలా అవసరం. నిద్ర సరిగా పోకపోతే అనేక అనారోగ్య సమస్యలు వచ్చి పడతాయి. సరిగ్గా నిద్ర పోకుంటే జరిగేదిదే ప్రతిరోజు ఏడు నుంచి ఎనిమిది గంటల పాటు తప్పనిసరిగా నిద్ర పోవాలి. తగినంత నిద్ర లేకపోతే శరీరంలో ఇన్సులిన్ పనిచేసే విధానం ప్రభావితం అవుతుంది. దీని వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంటుంది .ప్రతి ఒక్కరు కచ్చితంగా తగినంత నాణ్యమైన నిద్రపోకపోతే శరీరం ఎక్కువ ఒత్తిడిని ప్రేరేపించే హార్మోన్లు అయిన కార్టిసాల్ వంటి వాటిని ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది. దీనివల్ల తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. హైబీపీ, గుండె జబ్బుల ప్రమాదం ఇది హైబీపీకి కారణమవుతుంది. రక్తపోటు పెరగడం వల్ల అది గుండెపైన ఒత్తిడిని కలిగిస్తుంది. సరిగ్గా నిద్రపోకపోవడం గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. స్ట్రోక్ అవకాశాలను కల్పిస్తుంది. సరైన నిద్ర లేకపోతే ముఖంపైన నల్లటి మచ్చలు, గీతలు, ముడతలు వంటివి కనబడతాయి. ఇవి మీ అందాన్ని తగ్గిస్తాయి. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు వచ్చేలా చేస్తాయి. సరిగా నిద్ర పోకపోతే దాని ప్రభావం జుట్టు పైన కూడా పడుతుంది. జుట్టు బాగా రాలిపోతుంది. నిద్ర లేకుంటే మెదడుపై ఒత్తిడి ప్రతి మనిషి నిద్రపోయే సమయంలోనే మెదడు తనను తాను రిపేర్ చేసుకుని మళ్లీ మరుసటి రోజుకి సక్రమంగా పనిచేసేలా చేస్తుంది. ఎవరైతే సరిగ్గా నిద్రపోవడం లేదో వారికి ఈ ప్రాసెస్ దెబ్బతింటుంది. దాంతో మెదడు సామర్థ్యం తగ్గుతుంది. ఫలితంగా చేసే పనిలో ప్రొడక్టివిటీ పోతుంది. నిద్రలేమి జీవక్రియను మందగించేలా చేస్తుంది. ఫలితంగా ఆకలి పెరుగుతుంది. ఇది బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. వదిలిపెట్టొద్ద నిద్రలేమితో ఊబకాయం, మానసిక సమస్యలు నిద్రలేమితో ఊబకాయ బాధితులుగా మారుతారు. నిద్రలేమి సమస్య వ్యాధినిరోధక శక్తిని తగ్గిస్తుంది. నిద్రలేమి ఆందోళన, నిరాశ మరియు మానసిక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. జ్ఞాపకశక్తిని నాశనం చేస్తుంది. ఏకాగ్రత లేకుండా చేస్తుంది.

# వేసవిలో వేడికి విరుగుడు.. ఉదయాన్నే ఇది తాగితే చాలు ఆరోగ్యం ఫుల్!




వేసవి వచ్చేసింది! మండుతున్న ఎండలు, ఉక్కపోత, పెరిగిన ఉష్ణోగ్రతలు మనల్ని నీరసపరుస్తాయి. ఈ సమయంలో శరీరాన్ని చల్లగా, ఉత్సాహంగా ఉంచడానికి మనం రకరకాల శీతల పానీయాలు, ఎనర్జీ డ్రింక్స్ ఆశ్రయిస్తాం. అయితే, వాటిలో చాలా వరకు చక్కెర, కృత్రిమ రంగులు, రసాయనాలతో నిండి ఉంటాయి. ఇవి తాత్కాలిక ఉపశమనం ఇచ్చినప్పటికీ, దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో మన సంప్రదాయ పానీయమైన 'రాగి జావ' ఒక అద్భుతమైన, సహజసిద్ధమైన ప్రత్యామ్నాయం. ముఖ్యంగా వేసవిలో ఉదయాన్నే ఖాళీ కడుపుతో రాగి జావ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. వేసవిలో ఉదయం రాగి జావ ఎందుకు అంత మంచిది? శరీరాన్ని చల్లబరుస్తుంది: వేసవిలో రాగి జావ తాగడం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనం ఇదే. రాగి సహజంగానే శరీరంలోని అధిక వేడిని గ్రహించి, చల్లదనాన్ని అందిస్తుంది. ఉదయాన్నే ఒక గ్లాసు రాగి జావ తాగితే, పగలంతా ఎండలో తిరిగినా శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది. ఇది ఒక సహజసిద్ధమైన కూలెంట్ లా పనిచేస్తూ, వడదెబ్బ తగలకుండా చూస్తుంది.' తక్షణ శక్తినిస్తుంది: ఉదయం నిద్ర లేవగానే శరీరం రోజంతా చురుగ్గా పనిచేయడానికి శక్తి అవసరం. రాగి జావలో సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి నెమ్మదిగా జీర్ణమై, క్రమంగా శక్తిని విడుదల చేస్తాయి. దీనివల్ల ఉదయం తాగిన జావ మధ్యాహ్నం వరకు మిమ్మల్ని నీరసం దరి చేరకుండా చేస్తుంది. ఉదయాన్నే కాఫీ, టీ ల బదులు రాగి జావ తీసుకుంటే మంచి శక్తి లభిస్తుంది. । రాగిలో పీచు పదార్థం (డైటరీ ఫైబర్) అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. వేసవిలో ఆహార నియమాలు మారడం వల్ల కలిగే కడుపు సంబంధిత సమస్యలకు రాగి జావ ఒక మంచి పరిష్కారం. ఉదయాన్నే తాగడం వల్ల ప్రేగు కదలికలు సాఫీగా జరిగి, రోజంతా కడుపు తేలికగా ఉంటుంది. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "సరిగ్గా నిద్ర పోవటం లేదా? అయితే మీకు ఈ రోగాలు గ్యారెంటీ!" ఎముకలకు బలం : మనలో చాలా మంది క్యాల్షియం కోసం పాలపైనే ఆధారపడతారు. కానీ రాగిలో పాల కంటే కూడా క్యాల్షియం ఎక్కువగా ఉంటుందని మీకు తెలుసా? ఉదయాన్నే రాగి జావ తాగడం వల్ల శరీరానికి కావాల్సిన క్యాల్షియం పుష్కలంగా లభిస్తుంది. ఇది ఎముకలు, దంతాలు బలంగా తయారవడానికి సహాయపడుతుంది. పిల్లల ఎదుగుదలకు, వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల బలహీనతను నివారించడానికి రాగి జావ చాలా ముఖ్యం. బరువు తగ్గడానికి సహాయపడుతుంది : బరువు తగ్గాలనుకునే వారికి రాగి జావ ఒక ఆదర్శవంతమైన అల్పాహారం. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంటుంది. దీనివల్ల అతిగా తినడాన్ని నియంత్రించవచ్చు. అలాగే, ఇందులో కొవ్వు శాతం చాలా తక్కువ. మధుమేహానికి మేలు : రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అంటే, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతుంది. చక్కెర కలపకుండా ఉప్పు లేదా మజ్జిగతో రాగి జావ తాగడం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మేలు జరుగుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంచడానికి ఇది సహాయపడుతుంది.పోషకాల గని : రాగి క్యాల్షియంతో పాటు, ఇనుము, ప్రొటీన్లు, విటమిన్లు (ముఖ్యంగా ః విటమిన్లు), జింక్, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలకు కూడా గొప్ప మూలం. ఇది రక్తహీనతతో బాధపడేవారికి (ముఖ్యంగా మహిళలకు) చాలా ఉపయోగపడుతుంది. ఇది శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను అందించి, రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. తయారీ చాలా సులువు: రాగి జావ తయారు చేయడం చాలా సులువు. రాగి పిండిని నీటిలో ఉండలు లేకుండా కలిపి, స్టవ్ మీద పెట్టి చిక్కబడే వరకు మరిగించాలి. చల్లారిన తర్వాత దీనిని పాలు, మజ్జిగ లేదా నీటితో కలిపి తీసుకోవచ్చు. రుచికి కొద్దిగా ఉప్పు లేదా బెల్లం, యాలకుల పొడి చేర్చుకోవచ్చు. వేసవిలో ఉదయాన్నే రాగి జావ తాగడం వల్ల ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చు. ఇది కేవలం వేడి నుంచి ఉపశమనమే కాకుండా, శరీరానికి కావాల్సిన పోషకాలను అందించి, ఎన్నో ఆరోగ్య సమస్యలను దూరం చేస్తుంది. చౌకగా దొరికే, సులభంగా తయారు చేసుకునే ఈ సంప్రదాయ పానీయాన్ని మీ వేసవి దినచర్యలో భాగం చేసుకోండి. ఆరోగ్యకరమైన, చల్లని వేసవిని ఆస్వాదించండి!

## షుగర్ ఉన్నవారు నెయ్యి తింటున్నారా? అయితే ఒక్కసారి ఇవి తెలుసుకోండి.. లేకపోతే మీకే ఇబ్బంది!

మన భారతీయ వంటకాల్లో నెయ్యికి ప్రత్యేక స్థానం ఉంది. దాని రుచి, సువాసన చాలా మందికి ఇష్టం. అయితే, పెరుగుతున్న మధుమేహ సమస్యల నేపథ్యంలో, 'షుగర్ ఉన్నవారు నెయ్యి తినవచ్చా? ఇది వారికి మంచిదేనా?' అనే ప్రశ్న చాలా మంది మదిలో మెదులుతుంది. ఈ మధుమేహం అనేది లైఫ్‌లాంగ్ ఆరోగ్య సమస్య. ఈ వ్యాధి బాధితులు తమ ఆహారంలో ప్రతి పదార్థాన్ని జాగ్రత్తగా ఎంచుకోవాలి. మధుమేహం నియంత్రణలో ప్రధాన పాత్ర పోషించేది ఆహార నియమాలు. ఈ నేపథ్యంలో "నెయ్యి" అనే పదం వినిపించగానే చాలామందికి కలిగే మొదటి భావన – ఇది కొవ్వుగా ఉంటుందే, మధుమేహం ఉన్నవారికి కుదులే అని! నెయ్యి అంటేనే కొవ్వు ఉందని, అది చక్కెర వ్యాధిగ్రస్తులకు మంచిదేనా? అనే సందేహం సహజం. అయితే, తాజా పరిశోధనల ప్రకారం, పరిమిత మోతాదులో నెయ్యి తీసుకోవడం వలన మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. నెయ్యి అనేది వెన్న నుండి నీరు, పాలు ఘనపదార్థాలను తొలగించి తయారు చేసే స్వచ్ఛమైన కొవ్వు. ఇది దాదాపు 100% కొవ్వుతో కూడి ఉంటుంది. నెయ్యిలో ఉన్న పోషకాల మేలులు: నెయ్యిలో బ్యూటిరిక్ యాసిడ్ , విటమిన్ ం, ఇ, ఐ వంటి కొవ్వుల్లో కలిసే విటమిన్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్సులిన్ సున్నితతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతేకాక, నెయ్యిలో ఉండే మంచి కొవ్వులు శరీరానికి స్థిరమైన శక్తినిచ్చి, ఆకలిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఉపయోగపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు నెయ్యి ప్రయోజనాలు: రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రత్యక్ష ప్రభావం తక్కువగా ఉంటుంది. ఈ నెయ్యి పిండి పదార్థం కాదు. కాబట్టి ఇది నేరుగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. అంతే కాకుండా గ్లైసెమిక్ ఇండెక్స్‌ను తగ్గించడంలో సహాయం. ఆహారంలో నెయ్యిని చేర్చడం వల్ల మొత్తం ఆహారంలోని గ్లైసెమిక్ ఇండెక్స్ (ఉఐ) తగ్గుతుంది. అంటే, నెయ్యి కలిపి తిన్నప్పుడు ఆహారం నెమ్మదిగా జీర్ణమై, రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నెమ్మదిగా విడుదలయ్యేలా చేస్తుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ముఖ్యమైనది.నెయ్యిలో మోనోఅన్‌శాచురేటెడ్ , శాచురేటెడ్ ఫ్యాట్స్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. మితంగా తీసుకుంటే, ఇవి శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. నెయ్యిలో ఉండే బుటిరిక్ యాసిడ్ వంటి కొవ్వు ఆమ్లాలు పేగుల ఆరోగ్యానికి మంచివి. నెయ్యిలో విటమిన్ ఎ, డి, ఇ, కె వంటి కొవ్వులో కరిగే విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఈ విటమిన్లు శరీరానికి అవసరం, రోగనిరోధక శక్తికి సహాయపడతాయి. కొవ్వులు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. నెయ్యి తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది, ఇది అతిగా తినడాన్ని, ముఖ్యంగా స్నాక్స్ లేదా అధిక కార్బోహైడ్రేట్ ఆహారాలు తీసుకోవడాన్ని నిరోధించడంలో సహాయపడుతుంది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు : నెయ్యిలో క్యాలరీలు, కొవ్వు శాతం చాలా ఎక్కువ. ఒక టీస్పూన్ నెయ్యిలో సుమారు 40–50 క్యాలరీలు ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా అధిక బరువుతో బాధపడుతుంటారు, ఇది వారి పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తుంది. అధిక నెయ్యి వినియోగం బరువు పెరగడానికి దారితీయవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. నెయ్యిలో శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉన్నప్పటికీ, మితంగా తీసుకుంటే అవి అంత హానికరం కాదని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే, ఇప్పటికే గుండె జబ్బులు లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు నెయ్యి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి మరియు వైద్య సలహా తీసుకోవాలి. ప్రతి ఒక్కరి శరీరం భిన్నంగా స్పందిస్తుంది. కొంతమందికి నెయ్యి తేలికగా జీర్ణం కావచ్చు, మరికొందరికి కాకపోవచ్చు. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు నెయ్యిని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. మితంగా, సరైన పద్ధతిలో తీసుకుంటే ఇది వారి ఆరోగ్యకరమైన ఆహారంలో భాగం కావచ్చు. రోజుకు ఒకటి లేదా రెండు టీస్పూన్లకు మించి తీసుకోవడం మంచిది కాదు. స్వచ్ఛమైన, కల్తీ లేని నాణ్యమైన నెయ్యిని ఎంచుకోండి. కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే పూరి, పరాఠా వంటి వాటితో కాకుండా, అన్నం లేదా చపాతీపై కొద్దిగా రాసుకోవడం వంటి పద్ధతుల్లో తీసుకోవడం మంచిది. రంగంలోకి 26 రాఫెల్–ఓ ఫైటర్ జెట్లు" నెయ్యి మధుమేహాన్ని నయం చేసే ఔషధం కాదు, అలాగని పూర్తిగా హానికరం కూడా కాదు.





# సినిమా



## నా దొంగమొగుడు తెల్లటి దుస్తులు వేశాడు

### ప్రశాంత్ నీల్ దుస్తుల ఫోటపై భార్య పోస్ట్ వైరల్



సినిమా ప్రపంచంలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, ఎప్పుడూ తన సినిమాలతోనే కాదు, తన స్టైల్‌తో కూడా చర్చల్లో ఉంటారు. పుట్టింది బెంగళూరులో అయినా తెలుగు కుటుంబానికి చెందిన ప్రశాంత్ చిన్నప్పటి నుంచి టాలీవుడ్ ప్రభావంలో పెరిగాడు. ఆ ప్యాషన్‌నే ఆయన కెరీర్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన దర్శకత్వం వహించిన కేజీఎఫ్ చాప్టర్ 1, 2, అలాగే సలార్ చిత్రాలు పాన్ ఇండియా స్థాయిలో సెన్సేషన్‌గా నిలిచాయి. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో డ్రాగన్ వర్కింగ్ టైటిల్ పేరుతో ఓ భారీ సినిమా తెరకెక్కిస్తున్నారు. అయితే ప్రశాంత్ నీల్ సినిమాల్లో ఒక కామన్ ఫీచర్ అందరికీ తెలుసు ఆయన సినిమాలు అన్నీ డార్క్ షేడ్, ఇంటెన్స్ మూడ్ లోనే ఉంటాయి. హీరో నుంచి సపోర్టింగ్ ఆర్టిస్టుల వరకు అందరూ బ్లాక్ డ్రెస్‌ల్లో కనిపిస్తారు. షూటింగ్ లొకేషన్లు కూడా పొగతో, బొగ్గు బ్యాక్‌డ్రాప్‌లతో నిండిపోతాయి. ఈ కారణంగా అభిమానులు సరదాగా 'నీల్‌కి ఈ బ్లాక్ మీద పిచ్చేంటి?' అని కామెంట్లు చేస్తుంటారు. అయితే, ఈ సారి మాత్రం ప్రశాంత్ నీల్ తన అభిమానులను ఆశ్చర్యపరిచాడు. ఎందుకంటే ఆయన మొదటిసారి నల్ల దుస్తులు వదిలేసి తెల్ల సాంప్రదాయ డ్రెస్‌లో కనిపించాడు. ఒక కుటుంబ వేడుకలో భాగంగా అలా రెడి అయ్యారు. ఆ లుక్ చూసిన ఆయన భార్య లిఖితా రెడ్డి ఎమోషనల్ అయి, వెంటనే సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఫైనల్‌గా నా దొంగ మొగుడు తెల్ల బట్టలు వేసాడు అని సరదాగా రాసిన లిఖితా పోస్ట్ క్షణాల్లో వైరల్ అయిపోయింది. అభిమానులు కూడా ఆ ఫోటోపై ఫన్నీ, లవ్‌ఫుల్ కామెంట్లు పెడుతున్నారు. ఎప్పుడూ కఠినమైన, ఇంటెన్స్ లుక్‌లో కనిపించే ప్రశాంత్ నీల్ ఈ సారి సింపుల్ తెల్ల దుస్తుల్లో కనిపించడంతో, అభిమానులు 'సర్‌కి ఈ లుక్ సూపర్‌గా సూట్ అయ్యింది' అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## రాజాసాబా ప్రమోషన్‌లో కొత్త ఒరవడి

### ప్రత్యేకంగా షూట్ చేస్తున్న ప్రమోషన్ వీడియో

ప్రభాస్ అభిమానులకు, సినీ ప్రేక్షకులకు ఒక ఆసక్తికరమైన వార్త తెర మీదకు వచ్చింది. 'రాజా సాబ్' సినిమా విడుదలకు ముందు చిత్ర యూనిట్ మరో ట్రైలర్‌ను విడుదల చేయాలని యోచిస్తోంది. అయితే, ఈసారి ట్రైలర్ విషయంలో దర్శకుడు మారుతి ఒక సరికొత్త పద్ధతిని అనుసరించబోతున్నారు. సాధారణంగా సినిమాలలోని కీ షాట్స్‌తో ట్రైలర్ కట్ చేస్తుంటారు. కానీ, 'రాజా సాబ్' కోసం విడుదల చేయబోయే ఈ రెండో ట్రైలర్‌ను సినిమాలోని సన్నివేశాలతో కాకుండా, దీనికోసం స్పెషల్‌గా షూట్ చేయాలని దర్శకుడు మారుతి భావిస్తున్నారు. ఈ స్పెషల్ వీడియో ప్రమోషనల్ వీడియోలా ఉంటూనే, పూర్తిస్థాయి ట్రైలర్ అంత ఎఫెక్ట్‌ను కలిగించేలా డిజైన్ చేయబోతున్నారు. ఓ రకంగా చూస్తే, సినిమా ప్రమోషన్స్‌లో 'రాజా సాబ్' తో ఒక కొత్త ట్రెండ్ మొదలు కావచ్చు. అయితే ఇది పూర్తిగా కొత్త స్ట్రాటజీ అని చెప్పలేం. ఎందుకంటే సినిమా మీద ఆసక్తి కలిగించేలా ఉన్నా కొన్ని డైలాగ్స్, షాట్స్ తో చేసిన కొన్ని ట్రైలర్స్ ఇప్పటికే రిలీజ్ చేసి తర్వాత సినిమాలో అవి లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఈ సినిమా విషయంలో కూడా దాదాపుగా అదే స్ట్రాటజీ ఫాలో అవ్వబోతున్నారు. ఈ వినూత్న ప్రమోషనల్ స్ట్రాటజీ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.







## పురుషాధిక్యంలో మౌనమే సమాధానం

### కాజోల్ టాక్ షోలో జాన్వీ ఆసక్తికర విషయాలు





పురుషాధిక్య ప్రపంచంలో నెగ్గుకురావాలంటే కొన్నిసార్లు మౌనంగా ఉండాల్సిందేనని నటి జాన్వీకపూర్ అభిప్రాయపడ్డారు. తాను ఎన్నోసార్లు అలా ఉన్నానని చెప్పారు. పరిశ్రమలో కొన్నిసార్లు ఎదుర్కొంటోన్న సమస్యలపై ఆమె 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దర్శకనిర్మాత కరణ్‌జోహార్‌తో కలిసి జాన్వీ సందడి చేశారు. సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి ఇండస్ట్రీకి వచ్చాను. అయినప్పటికీ కొన్ని విషయాలు ఇక్కడికి వచ్చాకే నేర్చుకున్నాను. ఇక్కడ కొనసాగాలంటే పురుష అహంకారాన్ని ఎదుర్కోవాలి. నలుగురు మహిళలు ఉన్న ప్రదేశంలో నేను ధైర్యంగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయగలను.. కానీ, అదే ప్రదేశంలో నలుగురు పురుషులు ఉంటే మాత్రం నేను నా అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా వెల్లడించాల్సి ఉంటుంది. దీనికి చాలా నేర్పు ఉండాలి. నేను ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను. ఒక్కోసారి మనల్ని మనం తక్కువ చేసుకోవాలి. ఎంత గొప్పగా నటించే సామర్థ్యం ఉన్నప్పటికీ అవతలి వారి కోసం కొంచెం తగ్గి నటించాల్సి వస్తుంది. అలాగే మరికొన్నిసార్లు మనకు నచ్చని విషయాలను 'ఇది నాకు నచ్చలేదు.. నేను చేయను' అని చెప్పే బదులు.. నాకు అర్థం కావడం లేదు అని చెప్పాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఎన్నో రాజకీయాలను ఎదుర్కోవాలని జాన్వీకపూర్ చెప్పారు. ఈ విషయాలన్నీ ఆ షో వ్యాఖ్యాతల్లో ఒకరైన ట్వింకిల్ ఖన్నా అంగీకరించారు. తాను కూడా 1990ల్లో పరిశ్రమలో ఉన్నప్పుడు ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయం తనకు ఇప్పటికీ అర్థం కాదని పేర్కొన్నారు. ఇటీవల కూడా జాన్వీకపూర్ నెపోటిజం గురించి తన అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారు కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయన్నారు. ప్రస్తుతం రామ్‌చరణ్-బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న 'పెద్ది'లో నటిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది.



## ది గర్ల్ ఫ్రెండ్..అందరికీ కనెక్ట్ అయ్యే కథ

రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. ఇందులో రష్మికకు జోడీగా దీక్షిత్‌శెట్టి నటిస్తున్నారు. నవంబర్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ధీరజ్ మాట్లాడుతూ.. రష్మిక ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నారని.. విడుదలయ్యాక రెమ్యూనరేషన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని రష్మిక విచారం వ్యక్తం చేశారు. జాగ్రత్తగా ఉండండి అని అందరూ చెబుతారని.. కానీ, అలాంటి పరిస్థితుల్లో మన చేతిలో ఏమీ ఉండదన్నారు. ఇక సినిమా గురించి మాట్లాడుతూ ఇది ప్రేమకథే కానీ.. ఇప్పటివరకూ ఇలాంటి కథను ఎవరూ తెరకెక్కించలేదన్నారు. చాలా సున్నితమైన కథతో దీన్ని రూపొందించారు. ఈ సినిమా కచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది. నాకు బాక్సాఫీసు నంబర్లు, సక్సెస్ తెలియవు.. ఆడియన్స్‌కు మంచి కథ చెప్పాలని మాత్రమే ఆలోచిస్తాను అని చెప్పారు. రిలేషన్‌లో ఉన్నవారు ఎవరైనా ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. నిజజీవితాలకు దగ్గరగా ఉంటుందీ చిత్రం. నా టీమ్ సపోర్ట్ వల్లే ఈ సినిమాను రూపొందించ గలిగాను. ట్రెండ్‌లో ఉన్న అంశాలతోనే సినిమాలు తెరకెక్కించాలి అనే ఆలోచనను పక్కనపెట్టి ఒక మంచి కథతో మీ ముందుకు వచ్చాం. ప్రేక్షకుల సపోర్ట్ కావాలి. దీక్షిత్, రష్మిక గురించి చాలా చెప్పాలి. ఏ దర్శకులకైనా ఇలాంటి నటీనటులు దొరకడం అదృష్టం. వారి పాత్రలకు జీవం పోశారు. ఈ ఇద్దరూ ఇరగదీశారు. 13 ఏళ్ల నుంచి ఈ కథ గురించి ఆలోచిస్తున్నాను. నేను హాస్టల్‌లో ఉన్నప్పుడు జరిగిన ఓ చిన్న సంఘటన ఈ సినిమాకు పునాది. 5 ఏళ్ల క్రితం దాన్ని స్క్రీన్‌ప్లేగా రాసుకున్నాను. అది ఇన్ని రోజులకు మీ ముందుకు వచ్చిందని రాహుల్ రవీంద్రన్ అన్నారు. దీక్షిత్‌శెట్టి, రష్మిక అద్భుతంగా నటించారు. కచ్చితంగా ఈ చిత్రానికి అవార్డు వస్తుంది. రష్మిక అనడం కంటే ఇండియన్ క్రష్మిక అనాలేమో. ఈ సినిమాకు ప్రేయసితో వెళ్లే అబ్బాయిలు జాగ్రత్తగా ఉండాలి. ÷-లకైమాక్స్ అయ్యాక ఆ అమ్మాయి మిమ్మల్ని హగ్ చేసుకుంటే మీరు మంచి బాయ్‌ఫ్రెండ్.. సైలెంట్‌గా వెళ్లిపోతే మాత్రం కొట్టడం ఖాయం అని బన్నీ వాసు సరదాగా చెప్పారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు : కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ రూరల్, అక్టోబర్ 26 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని 33 /11 సబ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, సబ్ స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించారు. ధాన్యం సేకరణ తీరును, మాశ్చరైజేషన్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ ఏ విధంగా సరఫరా అవుతుందో ఎన్ని గంటలు రైతులకు అందిస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతున్నారని అందులో మాయిచ్చరైజేషన్ అయిన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్ అందించడంతోపాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు. ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు. నిరంతర నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతులకు అందాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రష్యా అమ్ములపొదిలో సరికొత్త అస్త్రం.. 'బూరెవెస్ట్‌నిక్' పరిధి అపరిమితం



రష్యా అమ్ములపొదిలో మరో సరికొత్త అస్త్రం వచ్చి చేరింది. అణుశక్తితో నడిచే 'బూరెవెస్ట్‌నిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. అపరిమితమైన పరిధి కలిగిన ఈ క్షిపణి మోహరింపు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని సాయుధ దళాలను ఆదేశించారు. కాగా రష్యా సైన్యం ఇటీవల 'అణు' విన్యాసాలు నిర్వహించింది. పుతిన్ ఆ విన్యాసాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రష్యా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, ఇతర సైనిక కమాండర్లతో ఆయన సమావేశమై మాట్లాడారు. పరీక్షల సమయంలో 'బూరెవెస్ట్‌నిక్' క్రూయిజ్ క్షిపణి 15 గంటలపాటు గాల్లోనే ఉందని, 14 వేల కిలోమీటర్లు ప్రయాణించిందని సైనికాధికారులు ఆయనకు తెలిపారు. అంతకుముందు సైనిక ఉన్నతాధికారులతో పుతిన్ భేటీ అయ్యారు. రష్యా సాయుధ బలగాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ జనరల్ వాలెరీ గెరాసిమోవ్ నేతృత్వంలోని కమాండర్లతో సంభాషించారు. సుమారు 10 వేల మందికిపైగా ఉక్రెయిన్ సైనికులను తాము చుట్టుముట్టామని గెరాసిమోవ్ తెలిపారు. 31 బెటాలియన్లతో కూడిన ఉక్రెయిన్ సాయుధ దళాల బృందాన్ని తాము అడ్డుకున్నామని చెప్పారు.

# రూ.10 కోట్లు ఇస్తావా.. కొడుకును పోగొట్టుకుంటావా?.. బీజేపీ ఎంపీకి బెదిరింపు కాల్స్

'మర్యాదగా రూ.10 కోట్లు ఇస్తావా.. లేదంటే నీ కొడుకును చంపేయమంటావా..?' అంటూ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బీహార్ కు చెందిన బీజేపీ సీనియర్ నేత, ఎంపీ సంజయ్ జైశ్వాల్ కు బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయి. దాంతో ఆయన పోలీసులను ఆశ్రయించారు. బాధిత ఎంపీ ఫిర్యాదు మేరకు వెంటనే రంగంలోకి దిగిన బీహార్ పోలీసులు కాల్ చేసిన వ్యక్తిని ట్రాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయాన్ని సబ్ డివిజినల్ పోలీస్ అధికారి వివేక్ దీప్ మీడియాకు వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం కొద్ది నిమిషాల వ్యవధిలోనే ఎంపీకి రెండు బెదిరింపు ఫోన్ కాల్స్ రావడంతో ఆయన శనివారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాల్ చేసిన వ్యక్తి రూ.10 కోట్లు అడిగాడని, లేదంటే తన కొడుకును చంపేస్తానని బెదిరించాడని ఎంపీ పోలీసులకు తెలిపారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు. కాల్ చేసిన వ్యక్తిని ట్రాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఎంపీని బెదిరించిన వ్యక్తికి క్రిమినల్ ముఠాలతో సంబంధం ఉండవచ్చునని అనుమానిస్తున్నట్లు చెప్పారు. అయితే ఈ బెదిరింపుల వెనుక రాజకీయ కోణం ఉన్నట్లు ఎలాంటి ఆధారాలూ లేవని పోలీసులు పేర్కొన్నారు. కేసును అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. కాగా సంజయ్ జైశ్వాల్ ప్రస్తుతం లోక్‌సభలో బీజేపీ చీఫ్ విప్‌గా ఉన్నారు.



# హిందూ సమాజ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



తాండూర్ : హిందూ సమాజ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధాన వక్తలు పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కవాతు నిర్వహించారు. భారీ కవాతు లో స్వయంసేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కిష్టంపెట్ విద్యాభారతి హైస్కూల్ నుంచి ప్రారంభమైన కవాతు ఇరువైపుల నుంచి వచ్చిన కార్యకర్తలు మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తా శివాజీ చౌక్ వద్ద ఏకమై, అక్కడి నుంచి ప్రధాన విధుల గుండా జాతీయ రహదారి మీదుగా కొనసాగింది. ఈ కవాతులో భరతమాత, డాక్టర్ జీ, గురూజీ చిత్రపటాలతో పాటు భగవద్వజంతో ఊరేగారు. దారి పొడవునా స్థానికులు, మహిళలు భగవాద్వజంపై పూలు చల్లుతూ మంగళ హారతి పట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు, గణవేషధారి , స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తలు మాట్లాడుతూ.. హిందూ సమాజాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గ్రామగ్రామాన స్వయం సేవక్ సంఘ్ విస్తారించాలని, దేశాభివృద్ధే లక్ష్యంగా పాటుపడాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ ప్రజలలో దేశభక్తి పెంపొందిస్తూ సంఘటితంగా ఉండడానికి, స్పూర్తిని నింపుతూ కవాతు నిర్వహించిందన్నారు.

# మైనార్టీ గురుకులాల్లో చదివి ఎంబీబీఎస్ చదివిన విద్యార్థులను సన్మానించిన కేటీఆర్, హరీశ్‌రావు



జహీరాబాద్ లోని ( తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో చదివి ఎంబీబీఎస్‌లో సీటు పొందిన విద్యార్థులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సన్మానించారు. ఎంబీబీఎస్ సీట్ సాధించిన మైనార్టీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులను కేటీఆర్ , హరీశ్ రావు శాలువతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ గురుకుల పాఠశాలలు పెట్టి మైనార్టీలకు నాణ్యమైన విద్యను అందించారని తెలిపారు. తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యాసంస్థల వల్ల మైనార్టీలకు ఎంత లాభం జరిగిందనేది మీకే బాగా తెలుసు అని అన్నారు. మైనార్టీ వెల్ఫేర్ స్కూల్లో చదివి తల్లిదండ్రులకు, కేసీఆర్ కలను నిజం చేసిన మిమ్మల్ని సన్మానించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో 203 మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసింది కేసీఆర్ అని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్ ఇబ్రహీం కుమారుడు ఒబేదు ఎంబీబీఎస్ సీటు సాధించారని అన్నారు. ఒబేద్ తండ్రి ఇబ్రహీం మాట్లాడుతూ.. ' మేం ఒక్కటి నుంచి ఇంటర్మీడియట్ వరకు మైనార్టీ గురుకుల పాఠశాలలో చదివించాం. కేసీఆర్ ప్రవేశపెట్టిన మైనార్టీ గురుకులాలు మా జీవితాలను మార్చేశాయి. ఈరోజు మా కుమారుడు డాక్టర్ చదువుతున్నాడు. మేము చాలా సంతోషంగా ఉన్నాం.' అని తెలిపారు. ఎంబీబీఎస్ సీటు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని ఒబేద్ తెలిపాడు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మైనార్టీలకు గురుకులాలు నిర్మించి మాకు చదువు చెప్పడం మా అదృష్టమని అన్నాడు. 2016లో మైనార్టీ గురుకులాలో అడ్మిషన్ పొంది ఈరోజు ఎంబీబీఎస్ సీట్ సాధించామంటే అది కేసీఆర్ వల్లే అని తెలిపాడు. జహీరాబాద్ మైనార్టీ గురుకులాల్లో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించిన తాసిల్ కమల్ మాట్లాడుతూ.. నీట్ లో 444 మార్క్స్ వచ్చి గవర్నమెంట్ వనపర్తి లో సీట్ సాధించానని అన్నారు. మైనార్టీ గురుకులాల్లో మమ్మల్ని సొంత పిల్లల్లాగా చూసుకున్నారని తెలిపారు. నేను ఈరోజు ఎంబీబీఎస్ సాధించానంటే దానికి కారణం కేసీఆర్ అని పేర్కొన్నారు. మేము ఎప్పటికీ కేసీఆర్ గారికి రుణపడి ఉంటామని తెలిపారు. రైతు కుమార్తె ఫిర్దోస్ మాట్లాడుతూ.. నేను జహీరాబాద్ మైనార్టీ గురుకులాలో ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివానని తెలిపారు. మంచి విద్యాబోధన అందించిన కేసీఆర్‌కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి మేము ధన్యవాదాలు చెప్పారు.' మేం అయిదుగురం అక్క చెల్లెళ్లం. ఒక తమ్ముడు ఉన్నారు. మా తండ్రి రైతు. తినడానికి కూడా చాలా కష్టంగా ఉండేది. అలాంటి మేము ఫీజులు కట్టి స్కూళ్లలో చదవలేకపోయాం. కేసీఆర్ నిర్మించిన మైనార్టీ గురుకులాల వల్లే నేను చదవగలిగాను. ఈరోజు డాక్టర్ చదువు కూడా చదువుతున్నాను.' అని అన్నారు. ప్రియా ఏంజెల్ అని జర్నలిస్ట్ కుమార్తె మాట్లాడుతూ.. ' జహీరాబాద్ మైనార్టీ గురుకులంలో చదివి ఎంబీబీఎస్ అడ్మిషన్ సాధించారు. గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ వనపర్తిలో ఫ్రీగా ఎంబీబీఎస్ సీట్ సాధించడం నాకు ఎంతో గర్వంగా ఉంది. 2016లో జహీరాబాద్ మైనార్టీ గురుకులాల్లో అడ్మిషన్ పొంది 5వ తరగతి నుంచి ఉచితంగా ఇంటర్మీడియట్ వారికి చదివించారు. నా తండ్రి జర్నలిస్ట్. సరైన వేతనం లేక ప్రైవేట్ పాఠశాలలో చదివించడం మాకు ఇబ్బందిగా ఉండేది. కొన్ని సమస్య వల్ల ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండేవాళ్ళం. కేసీఆర్ నిర్మించిన గురుకులాల మా జీవితాలను మార్చేసింది. ' అని అన్నారు.

# రహదారే కల్లంగా మారితే.. జంకుతున్న వాహనదారులు

మెదక్ రూరల్, అక్టోబర్ 26 : ఆ రోడ్లపై వెళ్లాలంటే వాహనదారులకు భయం పట్టుకుంటోంది. ఏ క్షణం ఎటువైపు ఎలాంటి ప్రమాదం చుట్టుముడుతుందోనని భయపడుతున్నారు. దీనిక్కారణం రోడ్లపై వరి ధాన్యం రాశులు కనిపించడమే. హవేలీ ఘన్‌పూర్ మండలంలోని గ్రామాలకు వెళ్లే రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు. వరి కోతలు మొదలయ్యాయంటే రోడ్లన్నీ కల్లాలను తలపిస్తుండటమే ఇందుకు కారణం. మొత్తం ధాన్యం రాశులతో నిండిపోతున్నాయి. సగం రోడ్లు ధాన్యం కుప్పలతో ఆక్రమిస్తుండటంతో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారుతున్నాయి. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా దారులన్నీ ధాన్యం కల్లాలుగా దర్శనమిస్తున్నాయి. రాత్రి వేళ ధాన్యం కుప్పలు కనిపించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరోవైపు ధాన్యం ఆరబెట్టేందుకు పొలాల వద్ద కల్లాలు లేకనే రోడ్లపై ధాన్యం పోయాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపించాల్సిన యంత్రాంగం చోద్యం చూస్తోంది.




# వివాహేతర సంబంధం కారణంగా.. వ్యక్తిని కట్టేసి కొట్టి చంపారు



బెంగళూరు: ఒక వ్యక్తికి మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడింది. కొంతకాలం కలిసి జీవించిన ఆమె తన పుట్టింటికి వెళ్లింది. అక్కడకు వెళ్లిన ప్రియుడ్ని ఆ మహిళ కుటుంబ సభ్యులు కట్టేసి కొట్టి చంపారు. కర్ణాటకలోని బీదర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా గౌనగావ్ గ్రామానికి చెందిన 27 ఏళ్ల విష్ణు తన తల్లితో కలిసి బీదర్‌లోని చింతకి గ్రామంలో నివసిస్తున్నాడు. పెళ్లై, పిల్లలున్న పూజతో అతడికి వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భర్తను వీడిన ఆమె విష్ణుతో కలిసి కొంతకాలం జీవించింది. కాగా, మూడు నెలల కిందట పూజా నాగనపల్లిలోని తన తల్లిదండ్రుల ఇంటికి తిరిగి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఆమెను కలిసేందుకు విష్ణు మరో ఇద్దరితో కలిసి అక్టోబర్ 21న ఆ గ్రామానికి చేరుకున్నాడు. అక్కడ హనుమాన్ ఆలయంలో ఉండగా పూజ తండ్రి అశోక్, ఆమె సోదరుడు గజానన్ కలిసి విష్ణును అడ్డుకున్నారు. అతడ్ని గుడి నుంచి బయటకు లాక్కొచ్చి ఒక స్తంభానికి కట్టారు. ఆ తర్వాత కర్రలతో దారుణంగా కొట్టారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన విష్ణును తొలుత చింతకి ప్రభుత్వ ఆసుపత్రికి, ఆ తర్వాత బీదర్‌లోని బ్రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అతడు మరణించాడు. విష్ణు తల్లి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులైన పూజ తండ్రి అశోక్, ఆమె సోదరుడు గజానన్‌ను అరెస్ట్ చేశారు. అయితే వారిద్దరూ విష్ణును కర్రలతో దారుణంగా కొట్టిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# రోడ్డు పక్కనున్న ఆటోలో మహిళ మృతదేహం.. గుర్తించిన స్థానికులు



బెంగళూరు: రోడ్డు పక్కన పార్క్ చేసిన ఆటోలో మహిళ మృతదేహం కనిపించింది. ఎవరో ఆమెను హత్య చేసి మృతదేహన్ని ఆటోలో వదిలి వెళ్లారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఆ మహిళ హత్యపై దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. శనివారం తిలక్‌నగర్‌లోని ప్రధాన రహదారిపై నిలిచి ఉన్న ఆటోలో మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా, పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఆ మహిళను 35 ఏళ్ల సల్మాగా గుర్తించారు. పెళ్లై నలుగురు పిల్లలున్న ఆమె భర్త ఇటీవల మరణించినట్లు తెలుసుకున్నారు. తెలిసిన వ్యక్తి ఎవరో సల్మా తలపై కొట్టి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ తర్వాత మృతదేహాన్ని దుప్పట్లో చుట్టి రోడ్డు పక్కన పార్క్ చేసిన ఆటోలో వదిలేశారని భావిస్తున్నారు. మరోవైపు సల్మా మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ఆమె హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి గురించి ఆధారం లభించిందని, అతడ్ని త్వరలో అరెస్ట్ చేస్తామని పోలీస్ అధికారి వెల్లడించారు.

# బిఆర్ఎస్ పాలనలో విధ్వంసం జరిగింది: తుమ్మల

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించాలని అన్ని పార్టీలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెంగళరావునగర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ ఉపఎన్నికతో భారత రాష్ట్ర సమితి కథ పరిసమప్తం కాబోతుందని ఆయన అన్నారు. ఈ ఎన్నిక తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశించేదిగా ఆయన పేర్కొన్నారు. ఓటర్ల చారిత్రక తీర్పు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో విధ్వంసం జరిగిందని.. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ కుయుక్తులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మినీ ఇండియా లాంటి హైదరాబాద్ అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి విజనరీగా పని చేస్తున్నారని.. జూబ్లీహిల్స్ ఓటర్లంతా సిఎంకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. స్థానికుడిగా ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని.. తద్వారా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.



# రైతు కష్టం నీటిపాలు

**రోడ్లుపై ఆరబోసిన మొక్కజొన్నకు మొలకలు**



చాగలమర్రి/రుద్రవరం, అక్టోబరు 26 :వరుస అల్పపీడనాలు, వాయుగుండాలతో గతకొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొక్కజొన్న తడిసి మొలకలు రావడంతో నంద్యాల జిల్లాలో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. పంట కోతదశకు రావడంతో ఇప్పటికే కొందరు రైతులు కోత కోయగా, మరి కొందరు ప్రస్తుతం అదే పనిలో ఉన్నారు. మొక్కజొన్న దిగుబడులు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, నూర్పిళు చేసుకొని గిట్టుబాటు ధరకు అమ్ముకోవడం రైతులకు కష్టతరంగా మారింది. దీంతో చాగలమర్రి, రుద్రవరం మండలాల్లోని పలు గ్రామాల రైతులు మొక్కజొన్నను రోడ్లపై ఆరబోశారు. అయితే, గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి మొక్కజొన్న తడిసిపోయి మొలకలు వచ్చాయి. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# గోదావరిపై పంటు రాకపోకలు నిలిపివేత



భీమవరం టౌన్, అక్టోబరు 26: మొంథా తుఫాన్ హెచ్చరికలతో పశ్చిమగోదావరి జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించింది. తుఫాన్ ప్రభావాన్ని పరిశీలించేందుకు జిల్లా అధికారులకు ఒక్కో నియోజకవర్గ బాధ్యతలు అప్పగించింది. నరసాపురం వద్ద గోదావరిపై ఉన్న పంటు రాకపోకలను నిలిపివేశారు. పేరుపాలెం బీచ్‌లో సందర్శకులు రాకుండా పర్యాటక కేంద్రాలను మూసి వేశారు. కాల్వలు, ఎటిగట్టు కాల్వలకు గండ్లు పడితే తక్షణమే అడ్డుకట్ట వేసేందుకు నీటి పారుదల శాఖ ఇసుక బస్తాలను సిద్ధం చేసింది. వరి, ఆక్వా రైతుల్లో ఆందోళన నెలకొనడంతో వర్షాలు కురిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు జిల్లా శాస్త్రవేత్తలు సూచనలు చేశారు. నిత్యావసర వస్తువులకు ఆటంకం లేకుండా ముందుగానే రేషన్ షాపులకు చేర వేశారు. లోతట్టు ప్రాంతాలు జలమయమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు చేరవేసేలా చర్యలు తీసుకున్నారు.

# అమరావతిలో బ్యాంకుల శంకుస్థాపన వాయిదా



రాజధాని అమరావతిలో ఈ నెల 28వ తేదీన జరగాల్సిన బ్యాంకుల శంకుస్థాపన కార్యక్రమం మొంథా తుఫాన్ కారణంగా వాయిదా పడింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా అమరావతిలో ఒకేసారి 12 జాతీయ బ్యాంకుల రాష్ట్రస్థాయి ప్రధాన కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేయాలని మొదట నిర్ణయించారు. తుఫాన్ పరిస్థితుల నేపథ్యంలో వాయిదా వేశారు. 2014-19 మధ్యకాలంలోనే అమరావతిలో ఉద్దండరాయునిపాలెం వద్ద 12 జాతీయ బ్యాంకుల కోసం స్థలాలు కేటాయించారు. భూముల చదును కూడా పూర్తయింది. కానీ 2019లో జగన్ అధికారంలోకి రావడంతో బ్యాంకులు ఆ స్థలాలు స్వాధీనం చేసుకోవడానికి ముందుకురాలేదు. రాష్ట్రంలో మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపి కార్యాలయాల ఏర్పాటుకు మార్గం సుగమం చేశారు. ఎస్‌బీఐకి 3 ఎకరాలు కేటాయించారు. ఆ స్థలంలో ఎస్‌బీఐ 14 అంతస్థుల భవనం నిర్మించనుంది. కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్, ఏపీ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా కార్యాలయాలు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చాయి.

# డ్రైవర్ దగ్గర అలారం ఉండాలి

**ముందు తలుపు ఆటోమాటిక్‌గా తెరుచుకోవాలి**

**వెనుక మరో ఆటోమాటిక్ డోర్ ఉండాలి**

**అగ్నినిరోధక పదార్థాలతో బస్సు నిర్మించాలి**

**రవాణా శాఖ మాజీ అధికారి గాంధీ**

అక్టోబరు 26 ప్రైవేటు బస్సు ప్రమాదాలు చాలావరకూ మానవ తప్పిదాల వల్లే తలెత్తుతున్నాయని మాజీ ఆర్టీఏ అధికారి సీఎల్‌ఎన్ గాంధీ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘకాలం అదనపు కమిషనర్‌గా సేవలు అందించిన గాంధీ శుక్రవారం వేమూరి కావేరీ ట్రావెల్స్ ప్రమాదంపై 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. బస్సు లోపల సరైన రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసు.ంటే ఇంతగా ప్రాణ నష్టం జరిగేది కాదన్నారు. ఏఐఎస్ 15 నియమ నిబంధనల ప్రకారం అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు ప్రయాణికులను అప్రమత్తం చేయడానికి డ్రైవర్ దగ్గర అలారమ్ బటన్ ఉండాలని చెప్పారు. అలాంటి ఏర్పాటు వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సులో ఉన్నట్లు కనబడటం లేదన్నారు. బస్సు బాడీ నిర్మాణంలోనూ అగ్ని నిరోధక పదార్థాలు వాడాలని, అలాంటి జాగ్రత్తలేవీ తీసుకోలేదని వివరించారు. ముందు భాగంలోని తలుపులు ఆటోమేటిక్‌గా తెరుచుకోవాలని, అద్దాలు పగలగొట్టడానికి ప్రతి కిటికీ దగ్గర ఒక హ్యామర్ ఉంచాలని చెప్పారు. అత్యవసర తలుపులు సులభంగా తెరుచుకునేలా చూడాలని అన్నారు. బస్సు లోపలి భాగంలో మంటలను అదుపు చేసే పరికరాలుంచాలని తెలిపారు. అవేవీ లేవు కనుకే ఈ దుర్ఘటనలో ప్రాణ నష్టం ఎక్కువ జరిగిందన్నారు. ఈ నేరంలో బస్సు యాజమాన్యం, అధికార వ్యవస్థ, అసమగ్ర చట్టం మూడూ దోషులేనని వ్యాఖ్యానించారు. ఖర్చు తగ్గించుకోవడంలో భాగంగా ప్రయాణికుల ప్రాణ రక్షణకు అవసరమైన సౌకర్యాలను బస్సు యాజమాన్యాలు ఏర్పాటు చేయడం లేదని చెప్పారు.మోటారు వాహనాల చట్టం ప్రకారం ప్రతి స్లీపర్ బస్సులో తగినన్ని అగ్నిమాపక యంత్రాలు అమర్చాలి. అత్యవసర ద్వారం సరైన స్థానంలో ఏర్పాటు చేయాలి. ప్రమాద సమయంలో ఆటోమేటిక్‌గా తెరుచుకొనే విధంగా ముందు, వెనుక భాగాల్లో రెండు ద్వారాలు ఉండాలి. వీటిని అస్సలు పట్టించుకోవడం లేదు. ధర తక్కువ కనుక ఫోమ్ బెడ్‌లు, కర్టెన్లు వాడుతున్నారు. అవి మంటల తీవ్రతను పెంచుతున్నాయి.వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సు డయ్యూ డామన్‌లో రిజిస్ట్రేషన్ చేశారు. ఫిట్‌నెస్, పర్మిట్ అనుమతులు అక్కడే తీసుకున్నారు. తిరిగేది హైదరాబాద్, బెంగళూరు మధ్య. ఆ బస్సును తనిఖీ చేసే అవకాశం ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు లేదు. రవాణా చట్టంలో ఇదో పెద్ద లోపం.మూడు నెలలకు ఒకసారైనా బస్సును రిజిస్టర్ చేసిన రాష్ట్రానికి తీసుకెళ్లాలని రవాణా చట్టంలో నిబంధన ఉండేది. రాజకీయ పలుకుబడితో దాన్ని తొలగించారు. ప్రైవేటు బస్సుల యజమానులతో ఆర్టీఏ అధికారులు నిరంతరం సమావేశాలు నిర్వహించి, నిబంధనలు పాటించడం మీద కచ్చితమైన మార్గనిర్దేశాలు జారీ చేయాలి. రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలుంటాయన్న స్పృహ కలిగించాలి. వాళ్ల వ్యాపారాలు వాళ్లు, వీళ్ల ఉద్యోగాలు వీళ్లు చేసుకొంటామంటే కర్నూలు తరహా విషాదాలు కొనసాగుతూనే ఉంటాయి. ప్రతి బస్సుకు నియమ నిబంధనల ప్రకారం చెక్ లిస్టు సిద్ధం చేయాలి. అవన్నీ ఉన్నాయని ధ్రువీకరణ అయ్యాకే బస్సు రోడ్డు ఎక్కేలా చూడాలి.



# కోస్తాకు తుఫాన్ల కలవరం

**1971 నుంచి 2023 మధ్యకాలంలో 60 సైక్లోన్లు**

**బంగాళాఖాతంలో పెరుగుతున్న తుఫాన్ల తీవ్రత**

**ప్రాణ, ఆస్తి నష్టం.. వ్యవసాయ రంగంపైనా ప్రభావం**

మే, అక్టోబరు, నవంబరు నెలల్లో బంగాళాఖాతం నుంచి తుఫాన్లు కోస్తాంధ్రపై విరుచుకుపడుతుంటాయి. గడిచిన ఐదున్నర దశాబ్దాల్లో (1971 నుంచి 2023 మధ్య) శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు సుమారు 60 తుఫాన్లు (తీవ్ర తుఫాన్లు, అసాధారణ, సూపర్ సైక్లోన్లు) తీరం దాటాయి. తుఫాన్ల ప్రభావంతో ప్రాణ, ఆస్తి నష్టం భారీగా ఉంటోంది. ప్రధానంగా రైతులు ఎక్కువ నష్టపోతుంటారు. ఉత్తర హిందూ మహాసముద్రంలోని బంగాళాఖాతం, అరేబియా సముద్రాల్లో మార్చి నుంచి జూన్, సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు రెండు సీజన్‌లలో తుఫాన్లు సంభవిస్తుంటాయి. ప్రధానంగా మే, నవంబరు నెలల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంటుందని పలు గణాంకాలు చెబుతున్నా.. గత రెండు దశాబ్దాల్లో అక్టోబరులో కూడా తీవ్ర విధ్వంసం సృష్టించిన తుఫాన్‌లు వచ్చాయి. పర్యావరణ మార్పులతో వాతావరణం వేడిగా మారుతోంది. సముద్రాల ఉపరితల ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతున్నాయి. ఇది తుఫాన్‌ల తీవ్రత పెంచేందుకు దోహదపడుతుంది.ఒక్కసారి గతాన్ని పరిశీలిస్తే..1971లో శ్రీకాకుళం జిల్లా బారువ, 1977లో కృష్ణా జిల్లా దివిసీమ తుఫాన్‌లు/ఉప్పెన తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. 1980 నుంచి 2000 వరకు ఏడాదికో తుఫాన్ కోస్తాలో ఎక్కడో చోట తీరం దాటింది. 1990 మేలో సంభవించిన తుఫాన్ కోస్తాలోని పలు జిల్లాలను అతలాకుతలం చేసింది. 1996లో బలుసుతిప్ప తుఫాన్ కోనసీమను కకావికలం చేసింది. 1999లో రెండు, 2000 నుంచి 2005 వరకు ఆరు తుఫాన్‌లు వచ్చాయి. ఖైముక్, లైలా, జల్, నీలం, హుద్‌హుద్, తితిలీ.. ఇలా ప్రతి తుఫాన్ కారణంగా ఆస్తి నష్టం వేల కోట్లలో ఉంటోంది. 2014లో సంభవించిన హుద్‌హుద్ వల్ల రూ.21,908 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేయగా.. దీంట్లో మూడో వంతు విశాఖపట్నంలోని పరిశ్రమలకు వాటిల్లింది.వాతావరణ మార్పులతో..బంగాళాఖాతం ఇప్పటికే వేడెక్కి ఉందని, దీనికితోడు వాతావరణ మార్పుల ప్రభావంతో ప్రస్తుత మొంథా తుఫాన్ మరింత బలంగా మారుతుందని ఏయూ వాతావరణ విభాగం విశ్రాంత ఆచార్యుడు భానుకుమార్ పేర్కొన్నారు. అక్టోబరులో ఒడిశా నుంచి కాకినాడ వరకు, నవంబరులో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఎక్కువగా తుఫాన్‌లు తీరం దాటుతుంటాయన్నారు. ఇటీవల కాలంలో బంగాళాఖాతంలో తుఫాన్‌ల తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున దాని ప్రభావం కోస్తాపై అంతే ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. సైబీరియా నుంచి వచ్చే ఈశాన్య గాలులు అక్టోబరు, నవంబరు నెలల్లో వచ్చిన తుఫాన్‌లపై ప్రభావం చూపుతాయన్నారు. ఈ సీజన్‌లో వచ్చే తుఫాన్‌లకు కుడి/ఈశాన్యం వైపు ఎక్కువగా వర్షాలు కురుస్తుంటాయని, అందువల్ల కాకినాడ పరిసరాల్లో తీరం దాటనున్న తుఫాన్‌కు కుడి/ఈశాన్యంగా ఉండే ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భానుకుమార్ విశ్లేషించారు.



# మొంథాను ఎదుర్కొందాం

**మెదటిపేజీ తరువాయి...**

నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి, పునరావాసం కల్పించాలని ఆదేశించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యాసంస్థలకు కలెక్టర్లు సెలవులు ప్రకటించాలని సూచించారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని, చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన క్రేన్లు, జేసీబీలు ప్రతి సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మరోవైపు పంట నష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ, ఆర్టీజీఎస్ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకో వాలన్నారు. తుఫాన్ రక్షణ చర్యలపై ఇప్పటికే 11సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు జాతీయ రహదారులపై వాహనాలు సిద్ధం చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, క్రేన్లు సిద్ధంగా ఉంచామని వివరించారు.

**ఉద్యానశాఖ డైరెక్టరేట్‌లో హెల్ప్‌లైన్ :** మొంథా తుఫాన్ నేపథ్యంలో ఉద్యాన రైతుల కోసం గుంటూరులోని డైరెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఉద్యానశాఖ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఉద్యాన తోటలకు నష్టం జరిగితే సూచనలు, సలహాల కోసం హెల్ప్‌లైన్ నంబరు 0863-2216470లో సంప్రదించాలని కోరారు. అధిక వర్షాల వల్ల పండ్ల తోటలు దెబ్బతినకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాన నీటిని తీసేసి, బూస్టర్ డోస్‌గా శాస్త్రవేత్తల సిఫారసు మేరకు ఎరువులు వేసుకోవాలని సూచించారు. గత వారంలో అధిక వర్షాల కారణంగా 21 జిల్లాల్లో 15 మండలాల్లో 23 గ్రామాల్లో 283 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు.

# చావుపైనా రాజకీయం

**కర్నూలు జిల్లా బస్సు ప్రమాదంపై జగన్ రోత పత్రికలో నీచమైన రాతలు**

అమరావతి, అక్టోబరు 26 : నిత్యం కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్న జగన్ రోత పత్రిక చివరకు చావుపైనా రాజకీయం చేస్తోంది. కర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేటు బస్సు ఘోర ప్రమాద దుర్ఘటనను కూటమి ప్రభుత్వానికి ముడిపెడు తూ అసత్య కథనం వండివార్చింది. ద్విచక్ర వాహనదారుడు శివశంకర్ బెల్టు షాపులో మద్యం కొనుగోలు చేసి తాగడం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ ఆదివారం సంచికలో అడ్డగోలు కథనం ప్రచురించింది. జగన్ పత్రిక తీరును ఎక్సైజ్ శాఖ తప్పుబట్టింది. దీనిపై సమగ్ర విచారణ జరిపించిన ఎక్సైజ్ శాఖ అసలు అక్కడ బెల్టు షాపులే లేవని తేల్చింది. లైసెన్స్ పొందిన మద్యం షాపులో బైకర్ శివశంకర్ మద్యం కొనుగోలు చేస్తున్న వీడియోలను కూడా విడుదల చేసింది. కర్నూలు జిల్లా పెద్దటేకూరు గ్రామంలోని 'రేణుక ఎల్లమ్మ వైన్స్' అనే అధికారిక లైసెన్స్ మద్యం షాపు నుంచే మద్యం కొనుగోలు చేశాడని తెలిపింది. సీసీ కెమెరా దృశ్యాల్లో ఈ విషయం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంది. ప్రమాదం జరిగిన రోజు రాత్రి అదే షాపులో 7 గంటలకు, 8.25 గంటలకు వేర్వేరు సమయాల్లో మద్యం కొనుగోలు చేశాడని వివరించింది. ఆ షాపు సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా జాతీయ రహదారి నుంచి 240 మీటర్లకు పైగా దూరంలో ఎక్సైజ్ నిబంధనల ప్రకారమే ఏర్పాటైందని తెలిపింది. పైగా ఆ ప్రాంతంలో ఎక్కడా బెల్టు షాపులు లేవని స్పష్టం చేసింది. ఇలా అపోహలు కలిగించే వార్తలు ప్రచురించడం పట్ల ఎక్సైజ్ శాఖ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొంది. ఫేక్ ప్రచారాలకు కేరాఫ్ వైసీపీ: నజీర్వైసీపీ పూర్తిగా ఫేక్ ప్రచారాలకు ప్రతీకగా మారిపోయిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ విమర్శించారు. కర్నూలు జిలా ?లలో బస్సు ప్రమాదం జరిగి 19 మంది మృత్యువాతపడితే, ఈ విషాదాన్ని కూడా వైసీపీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. ప్రమాదానికి కారణమైన బైకర్ శివశంకర్ బెల్టు షాపులో మద్యం కొనుగోలు చేశాడని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. శివశంకర్ ప్రభుత్వ లైసెన్స్ షాపులోనే మద్యం కొనుగోలు చేశాడని తెలిపారు. ఫేక్ ప్రచారాలకు ఆ పార్టీ కేరాఫ్ అడ్రసగా మారిందని విమర్శించారు.




PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com